epaper : tmedia.net.in

GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

T MEDIA

మెయిన్ : శుక్రవారం - సెప్టెంబర్ 01- 2023 - పేజీలు : 5

## విదేశాలకు వెళ్లేందుకు జగన్, విజయసాయికి కోర్టు అనుమతి



**టీ మీడియా, ఆగస్టు 31,హైదరాబాద్:** విదేశాలకు వెళ్లేందుకు సీఎం జగన్, ఎంపీ విజయసాయిరెడ్డికి సీబీఐ కోర్టు అనుమతించింది. యూకే వెళ్లేందుకు అనుమతి కోరుతూ సీబీఐ కోర్టులో జగన్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 2న లండన్‌లోని తన కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించాలని విజ్ఞప్తి చేశారు.ఈ పిటిషన్‌పై బుధవారం వాదనలు ముగించిన న్యాయస్థానం.. సీఎం విదేశీ పర్యటనకు అనుమతిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ 2 నుంచి 12 రోజులు లండన్ వెళ్లేందుకు న్యాయస్థానం అనుమతించింది. మరోవైపు యూనివర్సిటీలతో ప్రభుత్వ ఒప్పందాల కోసం యూకే, యూఎస్, జర్మనీ, దుబారు, సింగపూర్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సీబీఐ కోర్టులో వైసిపి ఎంపీ విజయసాయిరెడ్డి కూడా పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిందే. దీనిపై వాదనలు ముగించిన కోర్టు.. ఆయన విదేశాలకు వెళ్లేందుకు అనుమతించింది.

## బాలికల చేత రాఖీలు కట్టించుకున్న మోడీ



**టి మీడియా, ఆగస్ట్ 31,న్యూఢిల్లీ :** రాఖీ పండుగను ప్రధాని నరేంద్రమోడీ ఓ స్కూల్లోని బాలికల మధ్య ఘనంగా జరుపుకున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఓ స్కూల్ విద్యార్థినీలు రాఖీ పండుగ సందర్భంగా మోడీకి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా చిన్నారుల పేర్లను, ఏ తరగతి చదువుతున్నారో మోడీ వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికలు, టీచర్స్‌తో కలిసి మోడీ గ్రూప్ ఫోటో దిగారు. బుధవారం రాఖీ పండుగ సందర్భంగా జమ్మూకాశ్మీర్‌లోని ఉదమ్‌పూర్ జిల్లాలో పాఠశాల విద్యార్థినులు సిఆర్‌పిఎఫ్ జవాన్లకు రాఖీలు కట్టారు. అలాగే లోయలోని సాంబా జిల్లాలో బిఎస్ఎఫ్ జవాన్లు పాఠశాల విద్యార్థులతో కలిసి రక్షా బంధన్ జరుపుకున్నారు.

## తెలంగాణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ వ్యూహాత్మత

## - హైదరాబాద్ వేదిగా వర్కింగ్ కమిటీ మీటింగ్..

**టీ మీడియా, ఆగస్టు 31,న్యూఢిల్లీ :** ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. దీంతో కాంగ్రెస్ హైకమాండ్ వ్యూహాత్మత ఎత్తుగడతో ముందుకెళ్తోంది. కాంగ్రెస్ వర్కింగ్ కొత్త కమిటీ ఏర్పడిన తర్వాత మీటింగ్ నిర్వహించడం, అదీ కూడా హైదరాబాద్‌లో పెట్టడం ద్వారా భారీ యాక్షన్ ప్లాన్‌కే కాంగ్రెస్ సిద్ధమైనట్లు కనిపిస్తోంది. ఒకరిద్దరు కాదు.. దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ 39 మంది అగ్రనేతలు ఈ మీటింగ్‌కి హాజరవుతారు. ప్రత్యేకించి ఒకచోట మీటింగ్‌కి రాహులో, ప్రియాంకానో, సోనియానో ఒక్కరు హాజరుకావడమే కష్టం. అలాంటిది.. ఒకే వేదికపై ఆ ముగ్గురు కలిసి ఓ బహిరంగ సభను నిర్వహించడం ద్వారా తెలంగాణ ఎన్నికలకు భారీ బూస్ట్ ఇవ్వాలని ప్రయత్నిస్తోంది కాంగ్రెస్. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ హైదరాబాద్‌లో సెప్టెంబర్ 16,17 తేదీల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని యోచిస్తోంది. 39 మంది జాతీయ స్థాయి అగ్రనేతలు ఈ మీటింగ్‌కి హాజరవుతారని అంచనా వేస్తున్నారు. సీడబ్ల్యూసీ కొత్త కమిటీ ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌దే తొలి మీటింగ్ కానుంది. తెలంగాణ ఎన్నికలే టార్గెట్‌గా కార్యక్రమాల రూపకల్పనలో మునిగిన కాంగ్రెస్ పార్టీ సెప్టెంబర్ 17న భారీ బహిరంగ సభ నిర్వహించాలని చూస్తోంది. సోనియా, రాహుల్, ప్రియాంకను సభకు ఆహ్వానించే యోచనలో టీపీసీసీ ఉంది. ముగ్గురినీ ఒకే వేదికపై ఉంచడం ద్వారా తెలంగాణ ఎన్నికలకు భారీ బూస్ట్ ఇవ్వాలని ప్రయత్నిస్తోంది కాంగ్రెస్.



**ఎలక్షన్ కమిటీ సమావేశం వాయిదా**

మరోవైపు, సెప్టెంబర్2న వైఎస్ఆర్ వర్ధంతి ఉండటంతో కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ సమావేశం వాయిదా పడింది. సెప్టెంబర్ 3న కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ సమావేశం జరగనుంది. తద్వారా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు వేగవంతం చేయనుంది. అభ్యర్థుల పూర్తి వివరాలను ఈ కమిటీ పరిశీలించనుంది. సెప్టెంబర్ 4న టీపీసీసీ స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. పీఈసీ సభ్యులతో వ్యక్తిగతంగా మాట్లాడనుంది.

**అంతర్గత పోరుకు చెక్ పెట్టేలా..**

అయితే, ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. పార్టీలో అంతర్గత పోరుకు చెక్ పెట్టాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో రేవంత్, ఉత్తమ్ గొడవ గురించి కూడా అధిష్టానం ఆరా తీసినట్లు తెలుస్తోంది. టికెట్ల విషయంపై మొదలైన గొడవ.. పరస్పర ఆరోపణల వరకు వెళ్లింది. కాంగ్రెస్ ఉదయ్‌పూర్ తీర్మానం ప్రకారం.. కుటుంబంలో ఒక్కరికే సీటు ఇవ్వనుంది. అయితే, కొంతమంది కుటుంబంలో రెండు సీట్లు ఆశిస్తుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఎన్నికల వేళ ఎలాంటి అంతర్గత పోరు లేకుండా వ్యూహాత్మకంగా అడుగులేసే ఆలోచనలో హస్తం పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. గొడవలకు చెక్ పెట్టిన తర్వాతనే అభ్యర్థులను ప్రకటించనున్నట్లు సమాచారం

## మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యాతకుల భాస్కర్ మాదిగ

### - దళిత ఉద్యమాల్లో చురుగ్గా భాస్కర్ :ఎంపీ నామ



**టీ మీడియా, ఆగస్టు 31,హైదరాబాద్ :** తెలంగాణా భవన్ లో గురువారం రాష్ట్ర మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సమక్షంలో యంఆర్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాతకుల భాస్కర్ మాదిగ నేతృత్వంలో 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హరీష్ రావు, ఎంపీ నామ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలో యం ఆర్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాతకుల భాస్కర్ మాదిగ, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోరేపల్లి శ్రీనివాస్ మాదిగ, ఉమ్మడి ఖమ్మం జిల్లా యువసేన అధ్యక్షులు జెర్రిపోతుల నరేష్ మాదిగ ,ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి సగరంత్రి కోటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు , బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దసారి సతీష్ యాదవ్, మహబూబ్ నగర్ జిల్లా రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా ఇంచార్జి జెఆర్ కుమార్ మాదిగ తదితర 200 మంది ఎం ఆర్ పి ఎస్ కు రాజీనామా చేసి, బీఆర్ఎస్ లో చేరారు. యాతకుల భాస్కర్ మాదిగ రాష్ట్ర నాయకునిగా అనేక సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నారని మంత్రి హరీష్ రావు, ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐదేళ్లు ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారని చెప్పారు.మందకృష్ణ తర్వాత తానే అన్నట్లు దళిత ఉద్యమాల్లో భాస్కర్ పని చేశారని అన్నారు. దళిత , వామ పక్ష ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో సీఎం కేసీఆర్ దళితుల అభ్యున్నతికి చేస్తున్న కృషికి ఆకర్షితులై భాస్కర్ బీఆర్ఎస్ లో చేరారని నామ నాగేశ్వరరావు అన్నారు.

## రేవంత్ న్నయాది మార్చినవా ..?

- సీసీ నెంబర్ 15/2016 మాట్లాడవా
- -2013 లో మోడీ,బాబు ప్రధాని,ఉపప్రదాని అన్నావు
- -2114 జనవరి లో దేశానికి పట్టిన చీడ కాంగ్రెస్ అంటి వి
- -2014 సెప్టెంబర్ లో తుమ్మలవి దిగజారుడు రాజకీయం అన్నవు
- - రాజకీయ విశ్లేషకులు



**టి మీడియా ,ఆగస్టు 31,రాజకీయ ప్రతినిధి:**

రేవంత్ రెడ్డి గురువారం హైద్రాబాద్ లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇంటికి వెళ్లి కాంగ్రెస్ కి ఆహ్వానం చెయ్యడం పట్ల రాజకీయ విశ్లేషకులు రేవంత్ గతం మరిచారా అని ప్రశ్నిస్తున్న రు. 2014 లో తుమ్మల టి ఆర్ఎస్ లో చేరటం పై ఆయనవి దిగజారుడు రాజకీయాలు అన్నారు.అటుతరువాత 2015 లో తుమ్మల ఏం ఎల్ ఏ ల కోటాలో ఏం ఎల్ సి గా ఎన్నిక సమయం లో ఆయనకు వ్యతిరేకంగా ప్రజా ప్రతినిధులు ను ప్రలోభ పెట్టారు అని హైద్రాబాద్ ఎసిబి సిటీ range-1 లో సి సి నెంబర్ 15/2016 నమోదు అయ్యి ప్రస్తుతం విచారణ సాగుతోంది. ఇన్ని ఉండగా అన్ని మర్చి తుమ్మల ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ కి ఆహ్వానం చెయ్యడం వెనుక రాజకీయం లో శాశ్వత శత్రువులు,మిత్రులు ఉండరు. గతం వదిలేసి వర్తమానం కోసం కొందరు పని చేస్తారు అని రేవంత్ నిరూపించారు అని అంటున్నారు.రేవంత్ మెడకి బలంగా చుట్టుకొన్న ఏసిబి కేసు రాజి కూడా తుమ్మల ఆహ్వానం అనే అభిప్రాయం ఉంది.

**రేవంత్ ఎప్పుడు ఏమి అన్నారు..**

**దేశానికి పట్టిన చీడే కాంగ్రెస్ పాలన**

2014 జనవరి 24 న జరిగిన రాష్ట్ర శాసనసభ సమావేశాలలో రాష్ట్ర విభజన ముసాయిదా బిల్లుపై చర్చలో భాగంగా ఆయన సభలో మాట్లాడుతూ తెలంగాణ ఇవ్వకుంటే నక్సలిజం పెరుగుతుందని అన్నారు. ఇందిరాగాంధీ సమైక్యవాది అని ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని టీడీపీ శాసన సభ్యులు రేవంత్ రెడ్డి అన్నారు. . గోల్డ్ మెడలిస్ట్ లయిన తమ ప్రాంత విద్యార్థులు నక్సలిజం వైపు మళ్లటానికి సమైక్య రాష్ట్రమే కారణమని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉన్నందునే కేసీఆర్ వెనక ప్రజలు అండగా నిలిచారన్నారు. 371 డి ఆర్టికల్ రాష్ట్ర విభజనకు అడ్డుకాదన్నారు.దేశానికి పట్టిన చీడే కాంగ్రెస్ పాలన అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఉన్నత పదవులన్నీ సీమాంధ్ర ప్రాంతానికే ఇచ్చారన్నారు. కేంద్ర మంత్రుల పదవుల విషయంలోనూ తెలంగాణవారికి అన్యాయం జరిగిందని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నాలుగు ప్రధాన పదవులన్నీ సీమాంధ్ర ప్రాంతానికే ఇచ్చారని అన్నారు. తెలంగాణ ఉద్యమం మొదట ఖమ్మంలోనే మొదలయిందన్నారు. తాము ఎన్నడూ జై ఆంధ్రా ఉద్యమాన్ని తప్పు పట్టలేదన్నారు.

**మోడీ, బాబు, ప్రధాని, ఉప ఉపప్రదాని**

2013 జూన్ 12 న గుజరాత్ సీఎం నరేంద్ర మోడీ, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుల్లో ఒకరిని ప్రధాని, మరొకరిని ఉప ప్రధానిని చేద్దామంటూ టీడీపీ శాసన సభ్యులు ఎ.రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. ఈ బాధ్యతను నెత్తిన వేసుకోవాలంటూ ఇటీవలే బీజేపీలో చేరిన శాసన సభ్యులు నాగం జనార్దన్‌రెడ్డిని కోరారు. ఇంతకూ ఈ ప్రతిపాదన ఎలా వచ్చిందంటే.. శాసనసభ ఇన్నర్ లాబీల్లోని బీజేపీ కార్యాలయంలో ఉన్న ఆ పార్టీ శాసన సభ్యులతో మంగళవారం రేవంత్ కొద్దిసేపు మాట్లాడారు.

**తుమ్మల నాగేశ్వరరావువి దిగజారుడు రాజకీయాలు**

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ శాఖామంత్రి కేటీఆర్‌పై తెలుగుదేశం శాసన సభ్యులు రేవంత్‌రెడ్డి 2014 సెప్టెంబరు 5, శుక్రవారం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీహార్ వలస దొరబాబులు కేసీఆర్, కేటీఆర్ అని రేవంత్ వ్యాఖ్యలు చేశారు. గుంటూరులో చదివిన కేటీఆర్‌కు తెలంగాణ స్థానికత రాదని ఆయన అన్నారు. తెలుగుదేశంలో పదవులు అనుభవించిన టీఆర్ఎస్ లో చేరిన తుమ్మల నాగేశ్వరరావువి దిగజారుడు రాజకీయాలని రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ వల్లే పార్లమెంట్‌లో టి.బిల్లు పాసైందని, సకలజనుల సమ్మెలో కీలక పాత్ర వహించిన మెదక్ జిల్లావాసి దేవీప్రసాద్‌కు టికెట్ ఎందుకివ్వలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

**సీసీ నెంబర్ 15/2016 ఏసీబీ కేసు**

**11/%ACB/CR/1/2015, ACB City Range-1, Police Station, Hyderabad C.C.No.15/2016 Principal Special Judge for SPE & ACB Cases City Civil Court, Hyderabad 120B, 34 Sec.12 of PC Act**

## అదానీ సంస్థ మరో మోసం

### - బయటపెట్టిన ఒసిసిఆర్‌పి

**టీ మీడియా, ఆగస్టు 31, న్యూఢిల్లీ :** అదానీ సంస్థకు చెందిన మరో మోసం వెలుగుచూసింది. మారిషస్‌కి చెందిన 'అపారదర్శక' నిధులు లక్షల మిలియన్ల డాలర్లను అదానీ సంస్థలో పెట్టుబులు పెట్టినట్లు ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) గురువారం తెలిపింది. ప్రమోటర్ కుటుంబం బహిరంగ ట్రేడింగ్ ద్వారా పెట్టుబడులు పెట్టినట్లు తెలిపింది. జార్జ్ సోరోస్ మరియు రాక్‌ఫెల్లర్ బ్రదర్స్ పెట్టుబడులు కలిగిన ఒసిసిఆర్‌పి ఈ మోసాలను బయటపెట్టింది. 24 లాభాపేక్షలేని విచారణ సంస్థలతో ఈ సంస్థ రూపొందింది. యూరప్, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలలో విస్తరించివుంది.పలు దేశాల్లోని పత్రాలు, అదానీ గ్రూప్ అంతర్గత ఇ-మెయిళ్లను అదానీ సమీక్ష చేయగా.. ఒసిసిఆర్‌పి దర్యాప్తులో కనీసం రెండు రహస్యకంపెనీలు అఫ్‌షోర్ నిర్మాణం ద్వారా అదానీ స్టాక్‌లను కొనుగోలు చేసి విక్రమించినట్లు గుర్తించింది. ఇద్దరు వ్యక్తులు నాసరీ అలీ షాబాన్ అహ్లీ మరియు చాంగ్ చుంగ్ లింగ్‌లు అదానీ కుటుంబంతో దీర్ఘకాలంగా వ్యాపార సంబంధాలు కలిగిఉన్నారు. అదానీ సోదరుడు వినోద్ అదానీకి సంబంధించిన గ్రూప్ కంపెనీలు మరియు సంస్థలలో డైరెక్టర్లుగా మరియు వాటాదారులుగా కూడా పనిచేశారు. అఫ్‌షోర్ నిర్మాణం ద్వారా కొన్ని సంవత్సరాల పాటు వాటాలు కొనుగోలు చేయడం, విక్రయించడంతో వారికి భారీ లాభాలు వచ్చినట్లు నివేదిక తెలిపింది.అహ్లీ, చాంగ్ అదానీ గ్రూప్ ప్రమోటర్ల తరఫునే వ్యవహరిస్తున్నారని భావించాలా అని ఒసిసిఆర్‌పి ప్రశ్నించింది. అదే వాస్తవమైతే.. కంపెనీలో ఇన్‌సైడర్లే 75 శాతానికి పైగా వాటాను సొంతం చేసుకున్నట్లు అవుతుందని తెలిపింది. ఇది భారత లిస్టింగ్ నిబంధనలకు విరుద్ధమని పేర్కొంది. అయితే, అహ్లీ, చాంగ్.. అదానీ ఫ్యామిలీ నుండి తీసుకున్న డబ్బులను ఇన్వెస్ట్ చేశారనడానికి తమకు ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపింది. కానీ, అదానీ స్టాక్స్‌లో వారి కుటుంబ సభ్యుల సమన్వయంతోనే ట్రేడింగ్ జరిగినట్లు తమ పరిశోధనలో ఆధారాలు లభించాయని పేర్కొంది. 2013 సెప్టెంబరులో 8 బిలియన్ డాలర్లుగా ఉన్న అదానీ గ్రూప్ మార్కెట్ క్యాపిటలైజేషన్.. గత ఏడాదికి 260 బిలియన్ డాలర్లకు చేరినట్లు తెలిపింది.




## దక్షిణాఫ్రికాలో ఘోర అగ్నిప్రమాదం

### - 73కి చేరిన మృతుల సంఖ్య



**టీ మీడియా, ఆగస్టు 31, దక్షిణాఫ్రికా:**లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. అతిపెద్ద నగరమైన జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బహుళ అంతస్తుల భవనంలో మంటలు చెలరేగడం కలకలం రేపింది. అయితే ఈ దుర్ఘటనలో 73 మంది సజీవదహనయ్యారు. ఇక వివారాల్లోకి వెళ్తే.. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జోహన్నెస్‌బర్గ్‌లోని ప్రముఖ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో ఉన్నటువంటి ఓ బిల్డింగ్‌లో గురువారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అయితే భవనం నుంచి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. దక్షిణాఫ్రికాలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. అతిపెద్ద నగరమైన జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బహుళ అంతస్తుల భవనంలో మంటలు చెలరేగడం కలకలం రేపింది. అయితే ఈ దుర్ఘటనలో 73 మంది సజీవదహనయ్యారు. ఇక వివారాల్లోకి వెళ్తే.. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జోహన్నెస్‌బర్గ్‌లోని ప్రముఖ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో ఉన్నటువంటి ఓ బిల్డింగ్‌లో గురువారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అయితే భవనం నుంచి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. దీంతో అందులో నుంచి స్థానికులు భయంతో పరుగులు తీశారు. మరికొందరు అందులోనే చిక్కుకనే అగ్నికి ఆహుతులయ్యారు. సమచారం తెలుసుకున్న అగ్నమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి వచ్చి సహాయక చర్యలు చేపట్టారు. అయితే ఇప్పుడు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అయితే భవనంతో దట్టమైన పొగ అలుముకుంది. దీంతో సహాయక చర్యలు చేసేందుకు సిబ్బందికి ఆటంకం కలిగిందని అధికారులు తెలిపారు. అయితే ఈ ప్రమాదంలో ఇప్పటిదాకా మొత్తం 73 మృతదేహాలను గుర్తించినట్లు ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ అధికారులు పేర్కొన్నారు. అలాగే ఈ ప్రమాదంలో మరో 52 మంది గాయపడినట్లు చెప్పారు. ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇక్కడ మరో విషయం ఏంటంటే అసలు అగ్ని ప్రమాదం ఎలా జరిగింది అన్న దానిపై ఇంకా స్పష్టత లేదు. అర్ధరాత్రి దాటిన తర్వాత అందరూ నిద్రిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరగడంతో భారీగా ప్రాణనష్టం జరగడం ఆందోళన కలిగించింది. అలాగే నిరాశ్రయులు ఎలాంటి లీజ్ ఒప్పందాలు లేకుండానే ఈ భవనంలో ఉంటన్నారని ఎమర్జెన్సీ అధికారులు చెప్పారు. అలాగే ఇందులో చిక్కుకుపోయిన వారిని వెతకడం కూడా చాలా కష్టంగా మారిందన్నారు. అయితే ఈ బిల్డింగ్‌లో దాదాపు 200 మంది వరకు ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. అలాగే మృతుల సంఖ్య కూడా మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. మంటల ప్రభావానికి ఆ బహుళ అంతస్తుల భవనం కూడా చాలా వరకు ధ్వంసమైపోయినట్లు పేర్కొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

### – బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్



**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :** రాఖీ పండుగను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ వారి సోదరుడు మహేష్ కు వారి చెల్లెలు మంగ రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వ వజ్రాల రమేష్ మాట్లాడుతూ రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు. ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త యజ్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు .

## ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తున్నందున హర్షం

### - ముక్కెర శ్రీనివాస్

### - ఎస్సీ జాబితాలో చేర్చే పార్టీకే మద్దత్తు



**టీ మీడియా, ఆగస్టు 31, పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకుల కోసం ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ అభివృద్ధికై వెన్నంటి ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. గతంలో చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని,ఆత్మగౌరవ భవనానికి మేడిపల్లిలో 2 ఎకరాలు కేటాయింపు, కులవృత్తిదారులకు 250 యూనిట్ల ఉచిత కరెంటు,121 మున్సిపాలిటీలకు అధునాతన ధోబి యంత్రాల కొరకై ప్రతి మున్సిపాలిటీకి రెండు కోట్ల చొప్పున విడుదల చేస్తామని,బట్టలు ఉతికే కాంట్రాక్టు దోభిలకే ఇస్తామని 102 జీవోను విడుదల చేయడం మరియు నిన్న ప్రకటించిన చిట్యాల ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తామన్నందుకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యంగా రజకుల చిరకాల వాంఛ అయిన ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని కూడా ఆలోచించి టిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెడతామని హామీ ఇవ్వాలని కోరుతున్నాం.ఏ రాజకీయ పార్టీ తన మేనిఫెస్టోలో రజక ను ఎస్సీ జాబితాలో చేరుస్తాం అని హామీ ఇచ్చి అమలు చేస్తుందో.ఆ పార్టీకే మా ఓట్లు అన్ని అని ముక్కెర శ్రీనివాస్ అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

### – వంగూరు ప్రమోద్ రెడ్డి



**టీ మీడియా, ఆగస్టు 31, బ్యూరో :** పెబ్బేరు మండల పరిధిలోని కొత్త సూగూర్ గ్రామానికి చెందిన కేశపాక బతుకమ్మ గురువారం అకాల మరణం చెందగా ఇట్టి విషయాన్ని బీఆర్ఎస్ స్థానిక నేత వంగూరు ప్రమోద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మానవ దృక్పథంతో 5000/-ఐదు వేల రూపాయలు చావు ఖర్చుల నిమిత్తం ఇవ్వడం జరిగింది. ఇట్టి సహాయాన్ని గ్రామ సర్పంచ్ జూదం వెంకటేష్ ఆధ్వర్యంలో మృతురాలి కుమారుడు కేశపాగ హనుమంతుకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అధ్యక్షుడు గార్దుల రాంబాబు, బత్తిని జయన్న, శ్యాం ప్రసాద్, ఫక్రుద్దీన్, మధు, డీలర్ వెంకటయ్య, వెంకటయ్య, శీలన్న, ముంత రాజు, గార్దుల బీచుపల్లి, కేశపాగ శీలన్న కుక్కన్న, జూదం గోవిందు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు పర్యావరణాన్ని కాపాడాలి

### – ప్రేమ్ టైలర్స్ నానమోని మన్నెం




**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాలోని రాజీవ్ చౌరస్తా ప్రేమ్ టైలర్స్ నానమోని మన్నెం రక్షాబంధన్ పండుగ సందర్భంగా మన్నెమ్మ మహేశ్వరి ఎల్లమ్మ అక్క చెల్లెళ్లకు పెద్ద శివుడు శంకర్ బావలకు ప్లాస్టిక్ వాడరాదని అవగాహన కల్పించి రాఖి కట్టిన తోబుట్టువులకు ప్లాస్టిక్ కవర్లో పాలు, మటన్, చికెన్, తేరాదని పాల షాప్ కు పోయినప్పుడు స్టీల్ క్యాన్లు తీసుకపోవాలని మటన్ షాప్, కు చికెన్ షాప్ కు పోయినప్పుడు స్టీల్ బాక్స్ లో మటన్ గాని చికెన్ గాని తెచ్చుకోవాలని తోబుట్టులకు స్టీల్ క్యాను, స్టీల్ డబ్బాలు బట్టలతోపాటు పాల క్యాను స్టీల్ డబ్బాలు కానుక అందజేశారు.ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు కోరారు.

## నివాళులర్పించిన మాజీ మంత్రి



**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం అంజనగిరి గ్రామానికి చెందిన ఉమ్మడి శంకర్ అనారోగ్యంతో స్వర్గీయులు అయినారు. అని తెలుసుకున్న మన మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అక్కడికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నీవాళ్ళు ఆర్పించి వారి కుటుంబ సభ్యులని పరమర్శించి కొంత అర్ధిక సహాయం చెయ్యడం జరిగింది . వీరితో పాటు వనపర్తి మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ , వనపర్తి జిల్లా ఎస్యుయుఐ అధ్యక్షుడు రోహిత్ , అంజనగిరి గ్రామ అధ్యక్షులు దేవన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు బాలు ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు .

# వెంకట్.. అప్పుడు వ్యభిచారం,ఇప్పుడు డ్రగ్స్

### - సినీ ఇండస్ట్రీ లో దందా రాయుడు



**టీ మీడియా, ఆగస్టు 31, హైదరాబాద్:** తెలుగు సినీ ఇండస్ట్రీలో అతి పెద్ద డ్రగ్స్ రాకెట్ బట్టబయలు అయ్యింది. సినీ నిర్మాత, ఫైనాన్షియర్ వెంకట్ పై నిఘా పెట్టిన నార్కోటిక్ అధికారులు.. మూడు నెలల రెక్కీ తర్వాత అడ్డంగా బుక్ చేశారు. నిర్మాతగా.. సినిమాలకు ఫైనాన్షియర్ గా గుర్తింపు పొందిన వెంకట్.. డ్రగ్స్ దందాతో కోట్ల రూపాయలు సంపాదించాడా అనేది ఇప్పుడు చర్చనీయాంశం అయ్యింది. అక్కినేని నాగచైతన్య సినిమా ఆటోనగర్ సూర్య సినిమాతోపాటు అక్కినేని నాగార్జున నటించిన ఢమరుకం సినిమాకు నిర్మాత, ఫైనాన్షియర్ గా ఉన్నారు వెంకట్. అంతేనా.. పూలరంగడు, లవ్లీ సినిమాలకు సైతం డబ్బు పెట్టింది ఈ వెంకట్ కావటం విశేషం.హైటెక్ సిటీ ఏరియాలో ఖరీదైన అపార్ట్ మెంట్స్ లో సర్వీస్ ఫ్లాట్ ను అద్దెకు తీసుకున్న వెంకట్.. అక్కడి నుంచే తన డ్రగ్స్ దందాను కొనసాగించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు పోలీసులు. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ఇప్పుడు డ్రగ్స్ కేసులో దొరికిన సినీ నిర్మాత, ఫైనాన్షియర్ వెంకట్ పై గతంలో వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్న కేసు నమోదై ఉండటం. అంటే ఈ వెంకట్ చీకటి వ్యవహారాలు కొత్తగా వెలుగులోకి రాలేదు.. ఇప్పుడు కొత్తగా డ్రగ్స్ కేసులో దొరికాడు అనేది ఇండస్ట్రీ హాట్ టాపిక్ అయ్యింది.సినీ ఇండస్ట్రీ నిర్మాత, ఫైనాన్షియర్ అంటే పెద్ద ఎత్తున పరిచయాలు ఉంటాయి. అంతే కాకుండా అవకాశాల కోసం ఎదురుచూసే ఎంతో మంది అమ్మాయిలతోనూ పరిచయాలు ఉండే ఉంటాయి. వాళ్ల బలహీనతను అవకాశంగా తీసుకుని వ్యభిచార గృహాలతోపాటు డ్రగ్స్ దందా చేస్తున్నట్లు తెలుస్తుంది. సినీ ఇండస్ట్రీలోని బలాలు, బలహీనతలపై బాగా అవగాహన ఉన్న వెంకట్.. దాన్నేఅవకాశంగా తీసుకుని ఈ డ్రగ్స్ దందా చేస్తున్నాడనే అతను ఇస్తున్న రేవ్ పార్టీలే సాక్ష్యంగా కనిపిస్తుంది. మూడు నెలలు రెక్కీ నిర్వహించి మరీ పట్టుకున్నారంటే.. వెంకట్ నెట్ వర్క్ ఎంత పెద్దదో అర్థం అవుతుంది.వెంకట్ తన నెట్ వర్క్ లో భాగంగా బాలాజీ రైట్ హ్యాండ్ గా ఉన్నట్లు తెలుస్తుంది. ఎందుకంటే గతంలోనూ వెంకట్ తోపాటు వ్యభిచార కేసులో దొరికింది కూడా బాలాజీనే. వెంకట్ డ్రగ్స్ దందా సినీ ఇండస్ట్రీలో ఎంత వరకు విస్తరించింది.. డ్రగ్స్ కస్టమర్లు ఎవరు.. ఎంత మొత్తం గోవా నుంచి హైదరాబాద్ తీసుకొచ్చాడు.. ఎంత సప్లయ్ చేశాడు.. ఎంత మొత్తానికి అమ్ముతున్నాడు.. సరఫరా ఎలా చేస్తున్నాడు.. ఇలాంటి చీకటి కోణాలు విచారణలో బయటకు రావాల్సి ఉంది.సినీ నిర్మాతగా.. ఫైనాన్షియర్ గా సినీ ఇండస్ట్రీలోనే ఓ పెద్ద స్థాయిలోనే ఉన్న వెంకట్ డ్రగ్స్ కేసులో పట్టుబడటంతో అతని నెట్ వర్క్ విస్తరణ ఏ స్థాయిలో ఉందనేది ఇప్పుడు ఆసక్తి రేపుతోంది. కోట్లకు కోట్లు సినిమాలకు ఫైనాన్స్ చేసే వెంకట్ అసలు వ్యాపారం డ్రగ్స్, వ్యభిచారమేనా అనేది కూడా తేలాల్సి ఉంది. ఈ రకంగానే అతను సంపాదించాడా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశం అయ్యింది. ఎందుకంటే వెంకట్ ఫైనాన్స్, నిర్మాతగా వ్యవహరించిన సినిమాలన్నీ కోట్లకు కోట్లు లాభాలు ఏమీ తీసుకురాలేదు .

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :** బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని డ్రైవర్స్ అన్నలతో నిర్వహించుకోవడం జరిగింది. రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతా మూర్తి ఆదేశాల అనుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రైవర్లు మనకు దేవుళ్ళతో సమానం వాళ్లు మనల్ని సురక్షితంగా మన గమ్యాలకు వారు చేరుస్తున్నారు. మన ప్రాణాలు వాళ్ల చేతుల్లోనే ఉంటాయి. కాబట్టి వాళ్ళు మనకు దేవుళ్ళతో సమానం మహిళలు వాళ్ళ వాళ్ళ పనుల రిత్యా ఆటో, క్యాబ్స్, బస్సులలో ప్రయాణిస్తుంటారు. కాబట్టి మహిళలని వాళ్ళ గమ్యాలకి సురక్షితంగా చేర్చాలని వాళ్లు మహిళలకు ప్రయాణ సమయంలో రక్షణగా ఉండాలని అలాంటి భరోసా డ్రైవర్లు ఇవ్వాలని ఇస్తున్నారని గురువారం ఆర్టీసీ డ్రైవర్, ఆటో డ్రైవర్ అన్నలకి రాఖీలు కట్టటం చాలా సంతోషంగా ఉందని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు వారణాసి కల్పన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కృష్ణ, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, ఉపాధ్యక్షురాలు మంగమ్మ, కార్యదర్శి సుగురు లక్ష్మి, కార్యవర్గ సభ్యులు శ్రీదేవి, జోష్ణ , బిజెపి మహిళా నాయకురాలు, ఆర్టీసీ సిబ్బంది సిఐ దేవేందర్ గౌడ్, జెవి స్వామి, చలపతి, డి ఆర్ గౌడ్ రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్ర హెూదా కోసం పోరాటం కొనసాగిస్తాం

### - ఎల్ఎబి, కెడిఎల డిమాండ్



**టీ మీడియా, ఆగస్టు 31,న్యూఢిల్లీ :** ప్రత్యేక రాష్ట్ర హెూదా కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని లడఖ్‌లోని లెహ్ అపెక్స్ బాడీ (ఎల్ఎబి) మరియు కార్గిల్ డెమోక్రటిక్ అలయన్స్ (కెడిఎ)లు స్పష్టం చేశాయి. అలాగే కేంద్రపాలిత ప్రాంతం (యుటి)లో ఆరోషెడ్యూల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశాయి. లడఖ్ ప్రజలకు మంచి పాలనను అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైనపుడు .. జమ్ము కాశ్మీర్ నుండి ఎందుకు వేరు చేశారని కెడిఎ ప్రశ్నించింది.గతంలో ప్రాతినిధ్యం, రాష్ట్రహెూదా, ప్రత్యేకహెూదాలతో మేం ప్రయోజనం పొందుతున్నాం. కానీ నేడు మా యువత నిరుద్యోగంతో బాధపడుతోంది. యుటిలో మా గొంతు వినిపించడం లేదు. ఇక్కడ ప్రజాస్వామ్యం లేదు" అని కెడిఎకి చెందిన సజ్జద్ మండిపడ్డారు.లడఖ్ ప్రజలకు శాసనాధికారాలు ఉండాల్సిందే. మా భూమిని, సంస్కృతిని, ఉద్యోగాలను, గుర్తింపును కాపాడాలనుకుంటున్నాం. విచారణ సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై స్పష్టతనిచ్చేలా సుప్రీంకోర్టులో నివేదికను సమర్పించాలని కోరుకుంటున్నాం" అని ఎల్ఎబి సభ్యులు త్సెరింగ్ పేర్కొన్నారు.లడఖ్‌లో ఎల్ఎబి, కెడిఎలు మత, సామాజిక, రాజకీయ సంస్థలు. లడఖ్ ప్రజలకు ఆ ప్రాంతంపై పాలన నిర్వహించే హక్కు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే లడఖ్‌కి రాష్ట్రహెూదాను, స్థానికులకు ఉపాధి కల్పించేందుకు వారు లేహ్ మరియు కార్గిల్ రెండు లోక్‌సభ స్థానాలు లడఖ్‌కు ప్రత్యేక సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.ఆర్టికల్ 370 రద్దుపై విచారణ సమయంలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా లడక్ కేంద్ర పాలిత ప్రాంతంగానే కొనసాగుతుందని, జమ్ముకాశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హెూదా కల్పిస్తామని సుప్రీంకోర్టుకు వివరించిన సంగతి తెలిసిందే.

## విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

### – కూరపాటి సునీల్ మాదిగ



**టీ మీడియా, ఆగస్టు 31, బోనకల్లు:** సెప్టెంబర్ 2న విగ్రహవిష్కరణ పెద్దమండవ గ్రామమునకు మంద కృష్ణమాదిగ రాక బోనకల్లు మండల కేంద్రంగా జరిగిన ముఖ్య సమావేశంలో మధిర నియోజకవర్గ ఇన్చార్జి కోటా హనుమంతరావు మాదిగ అధ్యక్షుడు జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 2న జరుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ వస్తున్నారు.గనుక మాదిగ ఉప కులాలు ప్రజాస్వాగవాదులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిలక నాగరాజు మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ, ఎమ్మార్పీఎస్ బోనకల్లు మండల ఇంచార్జ్ మంద అశోక్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మొండితోక వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బలవంతపు నరసింహారావు మాదిగ(భీమ్) మధిర నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ మర్రి కంటి గంగాధర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అర్వీందర్‌సింగ్ నియామకం



**టీ మీడియా, ఆగస్టు 31,న్యూఢిల్లీ :** ఢిల్లీ కాంగ్రెస్ నూతన చీఫ్‌గా అర్వీందర్ సింగ్ లవ్లీ నియమితులయ్యారు. అర్వీందర్ నియామకంపై ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) జనరల్ సెక్రటరీ కె.సి. వేణుగోపాల్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (డిపిసిసి) అధ్యక్షుడిగా తక్షణమే అర్వీందర్ సింగ్ బాధ్యతలు చేపట్టనున్నారని పేర్కొన్నారు. అలాగే ఇప్పటివరకు కాంగ్రెస్ అధ్యక్షుడిగా అనిల్ చౌదరి అందించిన సహకారానికి పార్టీ అభినందనలు తెలిపినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.గాందీనగర్ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అర్వీందర్ .. 2003-2013 మధ్య షీలాదీక్షిత్ ప్రభుత్వంలో పట్టణ అభివృద్ధి మరియు విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. అర్వీందర్ 2017లో కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు. తిరిగి 2008లో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. 2013, 2015 సంవత్సరాల్లోనూ డిపిసిసి అధ్యక్షుడిగా పనిచేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం మరోసారి కాంగ్రెస్ ఆయనకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది.

## జూపల్లికి రాఖీ కట్టిన కౌన్సిలర్ రమ్య నాగరాజు



**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :** సోదరీ, సోదరుల ప్రేమ,అభిమానాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొల్లాపూర్ కౌన్సిలర్ శ్రీమతి మేకల రమ్య నాగరాజు రాఖీ కట్టి సోదరి, సోదరుల అభిమానాన్ని చాటుకుని స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జూపల్లి కొల్లాపూర్ నియోజక వర్గ సోదరీ, సోదరీమణులకు, ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి అర్థికసాయం



**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :** రేవల్లి మండలం శానాయపల్లి గ్రామానికి చెందిన ఎత్తపు కృష్ణయ్య (65) అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్పీటీసీ భీమయ్య, సర్పంచ్ లక్ష్మి, బీఆర్ఎస్ నేతలు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5000/- వేలు ఆర్థిక సహాయం అందజేసి, ప్రభుత్వపరంగా అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## మరోసారి మావోయిస్ట్ లేఖలు


### - ధరణి పోర్టల్‌తో రైతులను దివాళా తీశారు




**టీ మీడియా, ఆగస్టు 31, ములుగు:** జిల్లాలో మరోసారి మావోయిస్టుల లేఖలు కలకలం సృష్టించాయి. వాజేడు మండలం జగన్నాథపురం జంక్షన్‌లో గురువారం ఉదయం ప్రత్యక్షమయ్యాయి.ధరణి పోర్టల్‌తో రైతులను దివాళా తీశారని లేఖలో పేర్కొన్నారు. గ్రామాల్లో వ్యవసాయ విప్లవం రాబోతోందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వాలు ప్రజలను అన్ని రకాలుగా పీడిస్తున్నాయని మండిపడ్డారు. పాత, కొత్త భూస్వాములు, కాంట్రాక్టర్లు, గ్రామ పరిపాలకవర్గం కలిసి ఒవ్యవస్థగా ఏర్పడి ప్రజలను అన్ని రకాలుగా దోచుకుంటున్నారని విమర్శించారు.పోలీస్ స్టేషన్లు పంచాయితీలు చేసే అడ్డాలుగా మారాయని లేఖలో ప్రస్తావించారు. మావోయిస్టు లేఖపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఇటీవల ధరణి పోర్టల్ పై ఒకవైపు కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేస్తోంది. ఇదిలా ఉండగా.. ధరణి పోర్టల్ ద్వారానే రైతులకు మేలు జరుగుతుందని అధికార బీఆర్ఎస్ పార్టీ చెబుతోంది.ఈ నేపథ్యంలో ఒక్కసారిగా మావోయిస్టులు ములుగు జిల్లా వాజేడు రహదారిపై ధరణి పోర్టల్ పై లేఖ, కరపత్రాలను విడుదల చేశారు. ఈ లేఖ, కరపత్రాలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి.

## వచ్చే ఎన్నికల్లో బంపర్ మెజార్టీ

### -సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



**టీ మీడియా, ఆగస్టు 31,హైదరాబాద్:** సీట్ల కేటాయింపు విషయంలో కాంగ్రెస్ పార్టీలో వివాదం నెలకొంది. కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు భార్యాభర్తలు, తండ్రీ కొడుకులు, తల్లీకొడుకులు పోటీ చేయాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారమే సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 74 నుంచి 78 సీట్లు వస్తాయని చెప్పారు. బంపర్ మెజారిటీతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆచరణకు సాధ్యంకాని హామీలను కాంగ్రెస్ ఎన్నడూ ఇవ్వదని తెలిపారు. మాట ఇచ్చిందంటే తప్ప నెరవేరుస్తుందని అన్నారు.

## దశదిన కర్మకు హాజరైన మార్కెట్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్



**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :** వనపర్తి మున్సిపల్ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ బి సత్యం ఆర్టీసీ కంట్రోలర్ బి వెంకటస్వామి భారత్ గ్యాస్ రాము మాతృమూర్తి బెక్కరి శాంతమ్మ దశదినకర్మకు వనపర్తి వ్యవసాయ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, ఉంగులం తిరుమల్, పుట్టపాక మహేష్, నందిమల్ల శ్యామ్ తదితరులు పాల్గొని పుష్పాలు సమర్పించి వారి ఆత్మ శాంతించాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జనసేన అధినేత జన్మదిన వేడుకలు వాడవాడలా నిర్వహించండి



**టీ మీడియా, ఆగస్ట్ 31, చింతూరు :** చింతూరు లోని మండల జనసైనికులు జనసేన పార్టీ రాష్ట్ర అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించాలని మండల అధ్యక్షులు మడివి రాజు ఒక ప్రకటనలో జనసేనకు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా మండలంలో ఉన్న జనసైనికులు కార్యకర్తలు అభిమానులు అందరూ రెండవ తేదీ జరగబోయే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. శనివారం ఉదయం 9:00 గం.కు చట్టి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి చింతూరు ఐటిడిఏ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించబడుతుందనీ అనంతరం. 9:40 గం.కు చింతూరు రాజీవ్ గాంధీ సెంటర్ నందు కేక్ కటింగ్ కార్యక్రమం ఉంటుందన్నారు. 10:20 గం. కు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత జనసేనకులకు భోజన వసతి ఉంటుందని అన్నారు. తర్వాత చింతూరు నుండి ఏడుగురాళ్ళపల్లి వరకు భారీ ర్యాలీగా వెళ్లి అక్కడ కార్యక్రమం చేసి ముగించడం జరుగుతుంది. కావున మండలంలో ఉన్న జనసేన పార్టీ నాయకులు జన సైనికులు కార్యకర్తలు పవన్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని చింతూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిలుపు ఇచ్చారు.

## ప్రశాంతంగా జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ




**టి మీడియా. ఆగష్టు 31.మేళ్ళ చెరువు :** మండల కేంద్రంలో ని మై హోం ఇండస్ట్రీస్ చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ గురువారం ప్రశాంతంగా జరిగింది.మైహోమ్ ఇండస్ట్రీస్ పరిధిలోని మఠంపల్లి మండలం చౌటుపల్లి, గ్రామ పరిధిలో, మే ళ్ల చెరువు మండలాలలోని ఆ సంస్థ భూములలో క్లింకర్, మైన్స్, సిమెంట్ పరిశ్రమల విస్తరణకు ఆ సంస్థ గురువారం జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. సున్నపురాయి ఉత్పధాన సామర్థ్యం 262.247 హెక్టర్ల లో ఉత్పధాన సామర్థ్యం పెంచుకోవడంతో పాటు క్లింకర్, సిమెంట్ ఉత్పత్తి సామార్ధన్ని పెంచుకోవడం కోసం 4 వ ప్లాంట్ కోసం ప్రాజాభిప్రాయం సేకరణ చేపట్టగా ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన ప్రజానీకం స్వచ్ఛందంగా తమ పూర్తి మద్దతు పలికారు.వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు ప్రజాభిప్రాయ సేకరణ కు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.మైహోమ్ ప్రజాభిప్రాయ సేకరణలో మెళ్లచేరువు సర్పంచ్ పందిళ్ళపల్లి శంకర్ రెడ్డి మాట్లాడుతూ... సి ఎస్ ఆర్ నిధుల కింద గ్రామపంచాయతీ 5శాతం అభివృద్ధికి చేయూత ఇవ్వాలన్నారు.స్థానికులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించి ఆదుకోవాలన్నారు. ప్రధాన రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు.ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి సహకారం చేయాలని,మూడు మండలాలకు కలిపి ఒక్కటే అంబులెన్స్ ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.మేళ్లచెరువు మండలానికి ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం వెనుక మొక్కలు నాటి మినీ పార్క్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతన్న విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పించాలని సంస్థ యాజమాన్యాన్ని కోరారు.

## శాంతి నిలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**టీ మీడియా, ఆగస్టు 31, బోనకల్:** మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మానసిక దివ్యంగా బాలికలతో రాఖీలు కట్టించి వారికి ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కల్పించారు. అనంతరం అరటి పండ్లు,చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అన్నా-చెల్లెళ్ళు, అక్కా-తమ్ముళ్ళ అనుబంధాలకు, అనురాగాలకు, ఆప్యాయతలను ప్రతీక అయిన రాఖీ పండుగను మానసిక దివ్యాంగుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ పండుగలను అనాథలు, దివ్యాంగుల మధ్య జరుపుకోవడం వలన వారు కూడా ఆనందంగా జీవిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టసుఖాలు ఉంటాయని వాటిని అధిగమించి సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, సభ్యులు గుడిమెట్ల వెంకట రోషన్, సిలివేరు రామకృష్ణ, సిలివేరు హనుమంతు, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ, మరియా, ప్రేమ, మేరి, రోసాలియా, కుమారి, విద్యార్థులు సోను, కావ్య, నాగమణి, మేఘన, అంబిక, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిసి బంధు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**టి మీడియా, ఆగష్టు 31, మేళ్ళ చెరువు :** హుజూర్నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గురువారం హుజర్నగర్ లోని నూతన క్యాంపు కార్యాయంలో జరిగిన బిసి బంధు లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసి లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ ఎస్ ప్ర భుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని,అభివృద్ధి సంక్షేమం ముందుకు తీసుకుని పోతుందని, దేశానికే ఆదర్శంగా నిలుస్తూ ఎన్నో రాష్ట్రాలు తెలంగాణలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను అనుసరిస్తూ ఉన్నారు, ఈ రోజు బీసీ వర్గాలలోని బడుగు బలహీన వర్గాలకుల వృత్తులకు జీవం పోస్తు..కార్మికుడు కార్మికుడిలాగే మిగిలిపోకుండా యజమనిలగా మారాలని లక్షరూపాయల సహాయం చేస్తున్నారు.కులవృత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు కార్మికుడిగా మిగిలి పోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. అదేవిదంగా గతంలో పరిపాలించిన కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. మళ్లీ ఆ పార్టీకి ఓటేస్తే ప్రజల జీవితాలు చీకట్లోనే మగ్గాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.లిఈ కార్యక్రమములోనియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, బిసి కార్పోరేషన్ జిల్లా అధికారులు, మండల అధికారులు ఎంపిడిఓ లు, నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు,తదితరులు పాల్గోన్నారు.

# 200వ రోజుకు చేరుకున్న లోకేష్ యువగళం పాదయాత్ర

### - శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

**టీ మీడియా, ఆగస్టు 31,ఏలూరు :** టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200వ రోజుకు చేరుకుంది. ఈ ఏడాది జనవరి 27న ప్రారంభమైన పాదయాత్ర ఇప్పటి వరకు 77 నియోజకవర్గాల్లో యాత్ర కొనసాగింది. లోకేష్ ఇప్పటి వరకు 2,710 కిలోమీటర్లు నడిచారు. పాదయాత్ర 200వ రోజుకు చేరుకున్న సందర్భంగా లోకేష్‌కు టీడీపీ నేతలు, కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో ఆయన కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఏలూరు జిల్లాలో కొయ్యలగూడెంలో ప్రారంభమైన పాదయాత్రలో నారా, నందమూరి కుటుంబసభ్యులు నారా భువనేశ్వరి, ఇతర కుటుంబసభ్యులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. మరోవైపు కొయ్యలగూడెం వద్ద పార్టీ కార్యకర్తలు లోకేష్‌కు యాపిల్ గజమాలతో ఘన స్వాగతం పలికారు.




**శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు**

లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200వ రోజుకు చేరుకున్న సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తన కుమారుడికి శుభాకాంక్షలు తెలిపారు. యువగళంగా ప్రారంభమైన పాదయాత్ర.. ప్రజాగళంగా మారిందన్నారు. లోకేష్ అతని టీమ్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

# ఆడపడుచులకు రాఖీ ఒక అదృష్టం

### - బొమ్మెర రామ్మూర్తి



**టీ మీడియా, ఆగస్టు 31, మధిర:** మధిర పట్టణం,లడక్ బజారు లో రాఖీ వేడుకలల్లో పాల్గొన్న బొమ్మెర రామ్మూర్తి గురువారం నాడు మదిర పట్టణంలో లడక్ బజార్లో జాగృతి మధిర మండల అధ్యక్షుడు పగిడిపల్లి వినోద్ కుమార్ కుటుంబ సభ్యులతో కలసి రాఖీ వేడుకలలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మధిర నియోజకవర్గ మాజీ ఇంచార్జి బొమ్మెర రామ్మూర్తి ఈ సందర్బంగా వారి కుటుంబ సభ్యులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జాగృతి ఇంచార్జి బొబ్బిళ్ళ పాటి బాబురావు పెద్ద గోపవరం సర్పంచ్ ఇనపానూరి శివాజీ, చేకూరి సతీష,నరేష్, పృథ్వి,అరవింద్, రాధకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

**తోట ధర్మ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన బొమ్మెర**

ముదిగొండ మండలం సువర్ణ పురం గ్రామం ముదిగొండ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గ్రామ ఉపసర్పంచ్ తోట ధర్మపై హత్య ప్రయత్నం దాడిని తీవ్రంగా ఖండించి ప్రభుత్వ దావకానాలో చికిత్స పొందుతున్న తోట ధర్మాన్ని పరామర్శించి దుర్మార్గంగా దాడి చేసిన వారిపై హత్యా ప్రయత్నం కేసు పెట్టి నిందితుని శిక్షించాలని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మధిర నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ బొమ్మెర రామ్మూర్తి ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల అధ్యక్షుడు వాచపల్లి లక్ష్మారెడ్డి ఎంపీపీ సామినేని హరిప్రసాద్ జడ్పిటిసి పసుపులేటి దుర్గా వెంకట్ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి మాజీ మండల అధ్యక్షుడు మేగడ శ్రీనివాస యాదవ్ ముదిగొండ గ్రామ సర్పంచ్ ఎర్ర ఎంకన్న ఎంపీటీసీ చెరుకుమల్లి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి మండలంలో ఘనంగా రక్షాబంధన్



**టీ మీడియా, ఆగస్టు 31, పెద్దమందడి:** పెద్దమందడి మండలం వెలటూర్ గ్రామంలో ఘనంగా రాఖీ పౌర్ణమి పండుగ జరుపుకున్నారు. అన్నా చెల్లెల అనుబంధం గురించి మాటలు వర్ణించలేము. బాల్యంలో ఇంట్లో ఎప్పుడు కొట్టుకున్న, మనసులో మాత్రం ఒకరిపై ఒకరికి బోలెడంత ప్రేమ ఆప్యాయతలు ఉంటాయి. సోదరుని విడిచి సోదరి అసలు ఉండలేదు. ఎప్పుడు పోట్లాడుకునే వీరిని రాఖీ పండుగ ఒకటి చేస్తుంది. సోదరుడు తన సోదరికి, నాన్న తర్వాత నాన్నగా, సోదరి.. అమ్మ తర్వాత అమ్మగా, జీవితాంతం తోడుగా నిలుస్తారు. అమితమైన ప్రేమను పంచుతారు. రక్షాబంధన్ సోదరీ సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమను చాటీ చెప్పేందుకు, అత్యంత ఘనంగా జరుపుకొనే పవిత్రమైన పండుగ.ఎంతటి క్లిష్టమైన పరిస్థితిలో అయినా, తమకు అభయం ఇస్తాడని కోరుతూ, తనకు రక్షణ ఉంటాడని, ప్రతి ఒక్క సోదరి మని తమ సోదరులకు రాఖీ కడతారు. చిన్నప్పుడు ఆస్తమానం గొడవపడే అక్క తమ్ముడు లేదా అన్నా చెల్లెలు, పెరిగి పెద్దయ్యాక ఒక్కసారిగా మారిపోయి, సీక్రెట్స్ షేర్ చేసుకునేంత ఫ్రెండులా మారిపోతాడు. సోదరికి సోదరుడు రక్షణగా ఉంటానని చెప్పే, ఈ పండుగ గురించి అనేక పురాణ కథనాలు ఉన్నాయి. తమ సోదరుడు యముడు ఇంటికి వచ్చిన వెంటనే అతడికి ఒక దారాన్ని కడుతుంది. మహ విష్ణువు గొప్ప భక్తుడు బలి. తపస్సు చేసి విష్ణువును మెప్పిస్తారు. బలి మహారాజు తన ప్రదేశానికి విష్ణు నువ్వు రమ్మని ఆహ్వానిస్తారు. బలి కోరికను కాదనలేక విష్ణు వెళ్తాడు. అప్పుడు లక్ష్మీదేవి ఒంటరిగా మిగిలిపోతుంది. భర్త వైకుంఠంని విడిచిపెట్టి భూలోకంలో ఉండడం లక్ష్మికి బాధ కలిగించింది. విష్ణువును తిరిగి రమ్మని కోరుతుంది. ఇలాంటి పురాణ కథలు ప్రజలు రక రకాలుగా చెప్పుకుంటారు.


# పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్స్



**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :** సైబర్ నేరాలపై పోరాడేందుకు వనపర్తి అన్ని పోలీస్ స్టేషన్లలో 'సైబర్ వారియర్స్' అధికారులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఎస్పీ గురువారం ప్రారంభించారు. సైబర్ నేరాలపై పోరాడేందుకు వనపర్తి జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లలో 'సైబర్ వారియర్స్' కు వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే. మూర్తి గురువారం రోజు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు వనపర్తి జిల్లాలో ఉన్న పోలీస్ స్టేషన్లలో 'సైబర్ వారియర్స్'కు శిక్షణ ఇచ్చినారు.సైబర్ నేరాలను అరికట్టడానికి మరియు దర్యాప్తు చేయడానికి, అలాగే ప్రజలకు అవగాహన కల్పించడానికి 'సైబర్ వారియర్స్'గా వ్యవహరించడానికి ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఇద్దరు పోలీసు సిబ్బందికి శిక్షణను అందించడానికి కొత్త చొరవను జిల్లా ఎస్పీ గురువారం ప్రారంభించారు.పెరుగుతున్న సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకుని వనపర్తి పోలీసులు కొత్త ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు 'సైబర్ వారియర్స్' పోలీసులకు 'సైబర్ వారియర్స్'గా శిక్షణ ఇవ్వనున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మానవ జీవితం డిజిటల్‌గా మారుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగు తున్నాయన్నారు.మారుమూల గ్రామాలకు కూడా 5జీ మొబైల్ సేవలను విస్తరింపజేసినందున ప్రపంచంలోని ఏ ప్రాంతం నుంచైనా సైబర్ నేరాలు జరుగుతాయని ఎస్పీ చెప్పారు. సైబర్ నేరాలను అరికట్టడంలో, అటువంటి నేరాలపై సమర్థవంతమైన పరిశోధనలు నిర్వహించడంలో 'సైబర్ వారియర్స్' కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అన్ని పోలీస్ స్టేషన్ల రోజువారీ పనితీరు కోసం ఇప్పటికే 17 ఫంక్షనల్ వర్టికల్స్ ఉన్నాయని తెలిపారు. సైబర్ నేరాలు ఇప్పుడు పోలీసు పనితీరును అంచనా వేయడానికి 18వ ఫంక్షనల్ వర్టికల్‌గా మారనున్నాయి.

సైబర్ నేరాలు సంప్రదాయ నేరాలకు భిన్నంగా ఉంటాయి కాబట్టి సైబర్ నేరాలను అరికట్టడమే కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు నేరాలపై దర్యాప్తు చేసేందుకు సైబర్ వారియర్‌లకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని ఎస్పీ శ్రీమతి రక్షిత కే మూర్తి తెలిపారు.జరిగే ప్రతి నేరానికి సైబర్ సంబంధిత భాగాలు ఉంటాయని, సంప్రదాయ నేరాలను పరిశోధించే పోలీసు అధికారులకు 'సైబర్ వారియర్స్' సహాయం చేస్తే, దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.సైబర్ నేరగాళ్లు రోజురోజుకు ఆధునిక సాంకేతికతలను ఉపయోగిస్తున్నారని, సైబర్ నేరాలను పరిష్కరించడానికి పోలీసులు కూడా సరికొత్త సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా ఉండాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సెల్ ఇన్చార్జ్ డిఎస్పి, ఉమా మహేశ్వర రావు, సిఐ, శ్రీను మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో ఎస్సైలు కానిస్టేబుల్స్ పాల్గొనడం జరిగినది.

# ఘనంగా ఎమ్మెల్యే బీరం జన్మదిన వేడుకలు



**టీ మీడియా, ఆగస్టు 31, చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రము లో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదన్న యాదవ్, ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంపీపీ సోమేశ్వరమ్మ, పాల్గొని కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు బీరం హర్షవర్ధన్ రెడ్డి, నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని,అన్నారు.పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వాల్మీకి చౌరస్తా లో జై బీరం..జై జై బీరం అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే జన్మ దినం సందర్భంగా అన్నదానం చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదన్న యాదవ్,సింగిల్ విండో చైర్మన్ నరసింహా రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి,యువ నాయకులు కిరణ్ గౌడ్,శరత్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ స్కామ్ కేసులో నాలుగు రాష్ట్రాల్లో సోదాలు



**టీ మీడియా, ఆగస్టు 31,న్యూఢిల్లీ :** స్కాలర్‌షిప్ కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) పలు రాష్ట్రాల్లో సోదాలు చేపట్టింది. దేశ రాజధాని ఢిల్లీతో పాటు హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని 24 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో లెక్కల్లో చూపని రూ. 75 లక్షల నగదును స్వాధీనం చేసుకోవడంతో పాటు ఖాతాలలో ఉన్న సుమారు రూ. 2.55 కోట్లను స్తంభింపచేసినట్లు తెలిపారు.సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ నివేదిక ఆధారంగా ఈడి మనీలాండరింగ్ విచారణ చేపట్టింది. ఎస్‌సి, ఎస్‌టి మరియు ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద హిమాచల్ ప్రదేశ్ ఉన్నత విద్యా డైరెక్టర్ పంపిణీ చేసిన నిధులలో అవతవకలు జరిగినట్లు సిబిఐ పేర్కొంది.

## వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న దేవరకద్ర శాసన సభ్యులు

### - ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**టీ మీడియా, ఆగస్టు 31, అడ్డాకుల :** అడ్డాకుల మండల కేంద్రము లోని మాంగళ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన పొన్నకల్ గ్రామానికి చెందిన దోనూరు ప్రభాకర్ రెడ్డి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి-హర్షిత రెడ్డి ల వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి అక్షింతలు వేసి ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమ వేడుకలో పాల్గొన్న అడ్డాకుల మండల ఎంపీపీ దోనూరు నాగార్జున రెడ్డి, మండల సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు టి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు పొన్నకల్ మహిమద్, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు బి. తిరుపతి రెడ్డి, ఎంపిటిసి రంగన్న గౌడ్, జాజాల రాజేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

### - నిరుపేదల నేస్తం మన మేఘన్న



**టీ మీడియా, ఆగస్టు 31, పెద్దమందడి :** మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన కటికే చాంద్ బీ మరియు నాగన్న, పక్కిరి మల్లన్న గురువారం అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్నా పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి ఇట్టి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి దహన సంస్కారాల కొరకు ఒక్కో కుటుంబానికి రూ. 5,000/-ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఆపద సమయంలో ఆదరించి అక్కున చేర్చుకుని సాయమందించిన మేఘారెడ్డి కి మృతుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్టూర్ ఎంపీటీసీ అంజలమ్మరాంచెంద్రయ్య, మరియు మాజీ సర్పంచ్ కుర్వ బాల్ చెంద్రయ్య, వివేకా నంద, దండు నరేష్, కుంటి చెంద్రప్ప తదితరులు పాల్గొని ఆర్థిక సహాయం అందచేశారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :** రాఖీ పండుగను పురస్కరించుకొని వారి సోదరుడు కేశవులు కు వారి చెల్లెలు కల్పన రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు. ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఙపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు .

## మేఘారెడ్డికి రాఖీ కట్టి ఆశీర్వదించిన మహిళలు



**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :** రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తూడి మేఘారెడ్డికి వనపర్తి పట్టణానికి చెందిన మహిళలు రాఖీ కట్టి ఆశీర్వదించారు. వనపర్తి పట్టణంలోని మేఘారెడ్డి క్యాంపు కార్యాలయంలో మహిళలు ఆయనతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపత్కాల సమయంలో ఓ అన్నలాగా అన్ని కుటుంబాలను ఆదుకుంటూ ముందుకు వెళుతున్న తమకు వచ్చే ఎన్నికల్లో విజయం సిద్ధిస్తుందని వారు ఆశీర్వదించారు.

తనను ఆశీర్వదించిన మహిళలకు మేఘారెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు రాఖీ కట్టిన మహిళలకు ఆయన తోబుట్టు చీరలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు వెంకటేష్, బ్రహ్మాచారి, నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి తుమ్మల..?


## - టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిభేటీ



**టీ మీడియా, ఆగస్టు 31,హైదరాబాద్:** బీఆర్ఎస్ అసంతృప్త నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్వరలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆ పార్టీ నేతలు తుమ్మలను ఆహ్వానించారు. తుమ్మలతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్లు రవిలు భేటీ అయ్యారు. ఈసందర్భంగా తుమ్మలను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. దీంతో తుమ్మల నాగేశ్వరరావు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. తుమ్మల నాగేశ్వరరావుకు బీఆర్ఎస్ జాబితాలో సీటు దక్కకపోవడంతో ఆయన అసంతృప్తిగా ఉన్నారు. అలాగే తాను ఎన్నికల్లో పోటీ చేస్తానని ఇటీవలే భారీ కార్ల ర్యాలీతో బలప్రదర్శన చేసిన విషయం విధితమే. అయితే ఈ నేపథ్యంలో ఇవాళ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నేతలు తుమ్మలను కలిసి కాంగ్రెస్ లోకి రావాలని, కలిసి పనిచేద్దామని కోరారు.

# షార్ట్ సర్క్యూట్

## -14 దుకాణాల దగ్ధం



**టీ మీడియా, ఆగస్టు 31కర్నూలు :** జిల్లా శ్రీశైలంలోని లలితాంబికా దుకాణంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎల్ బ్లాక్ సముదాయంలో 14 దుకాణాలకు మంటలు వ్యాపించాయి. ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి దాటాక చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

**బాధాకరమైన విషయం.. బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

శ్రీశైలంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దుకాణాలు దగ్ధంపై శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న హాయాంలో వ్యాపారస్తుల కోసం తాను ఎంతగానో శ్రమించి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో లలితాంభిక షాపింగ్ కాంప్లెక్స్ ని నిర్మించడం జరిగిందన్నారు. అయితే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మార్కెట్ షాపులను తరలించే ప్రక్రియ సరిగా చేయలేదు. దుకాణాలు తరలింపు చేసేటప్పుడు కూడా వ్యాపారులకు అన్ని సౌకర్యాలతో పాటు ముఖ్యంగా భద్రత కూడా చేసిన తర్వాతనే తరలించాలని చెప్పాము. కానీ దేవస్థానం అధికారులు, ఎమ్మెల్యే ఎటువంటి ఏర్పాట్లు చేయకుండా వారిని బదిలీ చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వం, దేవస్థానం అధికారుల నిర్లక్ష్యంగా కనిపిస్తుందన్నారు. కాబట్టి ప్రధానంగా ఈ ప్రభుత్వం ఈ దేవస్థానం అధికారులు చొరవ తీసుకొని ఏదైతే అగ్ని ప్రమాదం జరిగిందో ఆ 14 షాపులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రధానంగా తాను డిమాండ్ చేస్తున్నానన్నారు.

# ఆర్టికల్ 370పై విచారణ :

## - కేంద్రంపై విరుచుకుపడిన కపిల్‌సిబల్



**టీ మీడియా, ఆగస్టు 31,న్యూఢిల్లీ :** ఆర్టికల్ 370పై విచారణ సందర్భంగా గురువారం సుప్రీంకోర్టులో కేంద్రంపై సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ విరుచుకుపడ్డారు. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ.. జమ్మూకాశ్మీర్‌లో శాంతి బద్రతలు మెరుగయ్యాయని, 2018లో 52 సంఘటిత బంద్‌లు జరగగా, నేడు బంద్ ప్రస్తావనే లేదని అన్నారు. ఈ వాదనను సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తీవ్రంగా వ్యతిరేకించారు. సెక్షన్ 144 పేరుతో 5000మందిపై గృహ నిర్బంధం విధిస్తే.. బంద్ లేదా ధర్నాలు ఎలా జరుగుతాయని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయవద్దని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "5000 మంది గృహనిర్బంధంలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం సెక్షన్ 144 విధించడంతో పాటు ఇంటర్నెట్ సేవలను నిషేధించి... ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. వాటన్నింటినీ కోర్టు గుర్తిస్తుంది" అని అన్నారు.ప్రజలు ఆస్పత్రికి వెళ్లేందుకు కూడా అవకాశం లేనపుడు బంద్‌లు, ధర్నాలు ఎలా జరగుతాయని ప్రశ్నించారు. ఇంటర్నెట్‌పై నిషేధం విధించినట్లు సుప్రీంకోర్టు కూడా తీర్పులో ఆమోదించిందని, కానీ ఇప్పుడు ఇంటర్నెట్‌పై నిషేధం లేదని ఎలా చెబుతున్నారు" అని ప్రశ్నించారు. విచారణ ప్రత్యక్ష ప్రసారమవుతున్నందున అన్నీ రికార్డవుతున్నాయని, ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అందరికీ తెలుస్తాయని అన్నారు.జమ్మూకాశ్మీర్‌లో త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. అయితే ఆ అంశం కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల చేతుల్లో ఉందని అన్నారు. జమ్మూకాశ్మీర్‌కి రాష్ట్రహోదా కల్పిస్తామని.. అయితే కచ్చితమైన సమయం గురించి ఇప్పుడే వెల్లడించలేమని అన్నారు., ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై గత 13 రోజులుగా సుప్రీంకోర్టు విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే.

# రక్షా బంధన్ రోజున జన్మించిన కవలలు

## - అన్నా, చెల్లెళ్లుగా జననం



**టీ మీడియా, ఆగస్టు 31,అశ్వారావుపేట :** కవలలు జననం అరుదు. ఈ జననంలో ఇరువురు ఆడ లేక మగ పిల్లలు జన్మించడం సాధారణం.కానీ ఈ అరుదైన కవలల జననంలోనూ అరుదు అన్నా చెల్లెళ్ళు జన్మించడం ఇంకా అరుదు. అదీ అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక అయిన రక్షా బంధన్ రోజు జన్మనివ్వడం అరుదైన వైనం. ఇలాంటి అరుదైన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని నియోజక వర్గం కేంద్రం అయిన భద్రాచలం పట్టణంలో గల శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో రాఖీ పర్వదినం అయిన గురువారం చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, మోరంపల్లి బంజరు కు చెందిన గర్భిణీ పాండవుల సాయి గీత ప్రసవం కోసం భద్రాచలం పట్టణంలోని శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో చికిత్స పొందుతుంది.గురువారం ఉదయం 9 గంటలకు శ్రీ సురక్ష హాస్పిటల్ లో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సూరపనేని శ్రీ క్రాంతి శస్త్ర చికిత్స చేయగా కవలలు జన్మించారు.కాగా రక్షాబంధన్ రోజున అన్నాచెల్లెళ్ల బంధానికి మారు రూపు గా అన్న, చెల్లె లు కవల లు గా జన్మించటం విశేషంగా చోటు చేసుకుంది. రక్షాబంధన్ రోజున అన్న చెల్లి జన్మించడంతో కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ సూరపనేని శ్రీ క్రాంతికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు డైరెక్టర్స్ డాక్టర్ అక్కినేని లోకేష్, డాక్టర్ సూరపనేని శ్రీ క్రాంతి మాట్లాడుతూ రక్షాబంధన్ రోజున మా హాస్పటల్ నందు మొదటి కాన్పు లోనే కవలలు అన్నా, చెల్లికి జన్మనివ్వడం చాలా సంతోషంగా ఉందని, అలాగే తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉన్నారని తెలిపారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- సామాన్య భక్తులకు పెద్దపీట
- సిఫారసు లేఖలు స్వీకరించబడవు, ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు
- సెప్టెంబరు 18న ముఖ్యమంత్రివర్యులు పట్టువస్త్రాల సమర్పణ
- గరుడ సేవ నాడు ద్విచక్ర వాహనాల రాకపోకలు రద్దు
- నడక మార్గాల్లో నిబంధనలు కొనసాగుతాయి
- జిల్లా యంత్రాంగంతో సమన్వయం
- టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి



**టీ మీడియా, ఆగస్టు 31,తిరుపతి :** అధికమాసం కారణంగా ఈ ఏడాది సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో జరిగే రెండు బ్రహ్మోత్సవాలకు విశేషంగా భక్తులు విచ్చేసే అవకాశం ఉందని, భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం జిల్లా కలెక్టర్, ఎస్పీ, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్, టీటీడీలోని అన్నివిభాగాల అధికారులతో ఈవో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. సెప్టెంబరు 18న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు. ముఖ్యమంత్రివర్యుల చేతులమీదుగా శ్రీనివాస సేతు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల హాస్టల్ భవనం, తిరుమలలో విశ్రాంతి గృహాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయన్నారు. గరుడసేవను రాత్రి 7 గంటలకు ప్రారంభించి భక్తులందరికీ దర్శనం కల్పిస్తూ నిదానంగా ముందుకు తీసుకెళతామని తెలిపారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామని, వారికి సంతృప్తికరంగా వాహనసేవల దర్శనంతోపాటు మూలమూర్తి దర్శనం కల్పిస్తామని చెప్పారు. బ్రేక్ దర్శనాలకు సిఫారసు లేఖలు స్వీకరించబడవని, స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులను మాత్రమే అనుమతిస్తామని వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు తదితర ప్రివిలేజ్డ్ దర్శనాలను రద్దు చేసినట్టు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మించిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మత్స్యకార ప్రాంతాల్లోని భక్తులకు రోజుకు వెయ్యి మంది చొప్పున బ్రహ్మోత్సవ దర్శనం చేయిస్తామని తెలిపారు. వీరికి ఉచితంగా రవాణా, భోజనం, బస కల్పిస్తామన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా సెప్టెంబరు 22న గరుడసేవ నాడు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేశామన్నారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు రవాణా, వైద్యం తదితర సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. బ్రహ్మోత్సవాల కోసం విభాగాల వారీగా ప్రత్యేక ఏర్పాట్లు చేపడతామని చెప్పారు. భక్తుల కోసం పలు ప్రాంతాల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో తొమ్మిది రాష్ట్రాల నుండి కళాకారులను ఆహ్వానించి వాహనసేవల ఎదుట కళాప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని వివరించారు. వాహనసేవల ఎదుట ఏనుగులు, అశ్వాలు, వృషభాలు ప్రత్యేక అలంకరణలో పాల్గొంటాయని, వీటి నిర్వహణ కోసం కేరళ నుండి నిపుణులను రప్పిస్తున్నామని చెప్పారు. అటవీ శాఖ తిరిగి ఆదేశాలు జారీ చేసే వరకు నడక మార్గాల్లో ఇప్పుడున్న నిబంధనలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గతేడాది తరహాలోని జిల్లాలోని అన్ని విభాగాలను భాగస్వాములను చేసి శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తామన్నారు. టీటీడీతో సమన్వయం కోసం నలుగురు అధికారులను ఇప్పటికే ఏర్పాటు చేశామని, ఎక్సైజ్ చెక్‌పోస్టు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ట్యాక్సీలకు ధరలు నిర్ణయించి స్టిక్కర్లు అంటిస్తామని, రుయా ఆసుపత్రి, ఇతర ప్రాంతాల నుండి వైద్యులను, మందులను అందుబాటులో ఉంచుతామని వివరించారు. ఎస్పీ శ్రీ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు తగినంత మంది సిబ్బందితో పూర్తి భద్రత కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రివర్యుల పర్యటన, గరుడ సేవ, చక్రస్నానం రోజుల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడతామన్నారు. శ్రీవారి ఆలయం, మాడ వీధులు, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు, అలిపిరి చెక్ పాయింట్ తదితర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతామన్నారు. భక్తుల రద్దీతోపాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. తిరుపతి నగరం శివార్లలో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తామన్నారు. తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి హరిత మాట్లాడుతూ తిరుపతిలోని రైల్వే స్టేషన్, బస్టాండు, భక్తులు సంచరించే అన్ని ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి మెరుగ్గా పారిశుధ్య చర్యలు చేపడతామని తెలిపారు.మీడియా సమావేశంలో శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన శ్రీ వేణుగోపాల దీక్షితులు, జెఈవోలు శ్రీమతి సదా భార్గవి, శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ నరసింహ కిషోర్, డిఎల్వో శ్రీ వీర్రాజు, అదనపు ఎస్పీ శ్రీ మునిరామయ్య, ఆర్టీసీ ఇన్చార్జి ఆర్ఎం శ్రీ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలకపల్లి బీడు భూములు సస్యశ్యామలం

## - ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



**టీ మీడియా, ఆగస్టు 31, నాగర్ కర్నూల్ :** తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు కావడంతో తెలకపల్లిలోని బీడు భూములన్నీ సస్యశ్యామలంగా మారాయని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి వెల్లడించారు. తెలకపల్లి మండలంలోని 6 గ్రామాల్లో 14 కిలోమీటర్ల మేరకు ఎమ్మెల్యే పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా తెలకపల్లి మండలంలోని దాసుపల్లి, రాంరెడ్డిపల్లి, చిన్న ముద్దునూరు, జమిస్తాపూర్, నందిపేట, కార్వంగ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాధాన్యమిచ్చారన్నారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రైతులకు రైతుబంధు ద్వారా పంట సాగుకు ఆర్థిక సహాయం అందజేశారన్నారు. 24 గంటలు ఉచిత విద్యుత్తు, సాగునీరు అందించడంతో బీడు భూములన్ని పచ్చటి పంట పొలాలుగా మారిపోయా అన్నారు. పదేళ్ల కింద తెలకపల్లి మండలంలో కరువు తాండవం చేసేదని, కరెంటు లేక, సాగునీరు లేక, పశు వులకు మేత కూడా దొరకని పరిస్థితుల్లో రైతులు తమ పశు వులను సంతలో అమ్ముకునే వారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. అప్పుడు కరెంటు ఉంటే వింతగా అనిపించేదని, ఇప్పుడు పోతే వింతగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే పాదయాత్ర సందర్భంగా ఒక ఇస్త్రీ కార్మికుడి దుకాణంలో బట్టలు చేసి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. పాదయాత్ర మార్గమధ్యంలో ఎమ్మెల్యే పాదయాత్ర చూసిన ఒక కాలు లేని వికలాంగ యువకుడు ఒంటికాలతో కొద్ది దూరం ఎమ్మెల్యే వెంబడి నడిచి అందరినీ సంభ్రమాశ్చర్యానికి గురి చేశాడు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని గ్రామాల్లో పలుచోట్ల మహిళలు యువతులు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# నివాళులు అర్పించిన మాజీ మంత్రి



**టీ మీడియా, ఆగస్టు 31, ఖిల్లా ఘనపురం :** ఖిల్లా ఘనపురం మండలం సోలిపూర్ గ్రామానికి చెందిన పోరు మన్యమ్మ దిన వారాలలో పాల్గొని వారికి నివాళ్ళు అర్పించిన మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ సెక్రటరీ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి. వారి వెంబడి రామస్వామి లక్ష్మణ్ రైతు సంఘం అధ్యక్షుడు బాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు శివారెడ్డి కార్యకర్తలు, తదితరులు నివాళులర్పించడం జరిగింది.

# ఆపదలో అపన్నా హస్తం అందించిన సిఐ

**- కేన్సర్ తో బాధపడుతున్న గిరిజన మహిళ**

**- జీవితాంతం మందులు వాడాల్సిందే**

**అంటున్న వైద్యులు**



**టీ మీడియా, ఆగస్టు 31, వెంకటాపురం:** ములుగు జిల్లా వెంకటాపురం మండలం మొర్రవానిగూడెం గ్రామంలోని కోర్స నాగేశ్వరావు కుమార్తె కుమారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక మండలం మద్దులగూడెం గ్రామంలోని పండ రమేష్ నీ వివాహం చేసుకొని సుమారు 20 సంవత్సరాలు కావస్తుంది. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు కొన్ని సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతుంది రెక్కాడితే కానీ డొక్కాడని పేద కుటుంబం వారిది రెక్కల కష్టం మీద ఆధారపడి ముగ్గురు పిల్లలను పోషించుకుంటున్నారు హాయిగా సాగిపోతున్న తరుణంలో కుమారికి తరచూ అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి ఎంతో కాలం నుండి స్థానికంగా వైద్యం చేయించిన ఫలితం లేకపోయింది .ఈ క్రమంలో హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు పండ కుమారికి బోన్ క్యాన్సర్ గా నిర్ధారించారు. రెండు కాళ్లు చచ్చుబడిపోయి వీల్ చైర్ కి పరిమిత అయింది కుమారి భర్త పండ రమేష్ స్తోమతకు మించి అప్పో సప్పో చేసి శాస్త్ర చికిత్స చేయించాడు. అయినా ఫలితం లేకపోయింది సుమారు ఐదు లక్షల వరకు వైద్యం ఖర్చు చేశారు. తన భార్య కుమారి ఆరోగ్యం కుదుటపడితేనే చాలు అదే పదివేలుఅన్న విధంగా కుమారి భర్త ఆశించారు .కానీ వారి ఆశలన్నీ అడవిపాలయ్యాయి ఆపరేషన్ చేసిన తర్వాత కూడా కుమారి నడవలేని పరిస్థితిలో ఉంది వీల్ చైర్ కే పరిమితమైంది ఒకరి సహాయం లేకుండా లేచి నిలబడలేని పరిస్థితిలో ఉంది మరో పక్కకు మారి జీవితాంతం మందులు వాడాల్సి ఉంటుందని వైద్యులు తెలుపుతున్నారు తమ స్తోమతకు మించి అప్పులు చేశామని ఇక మందులు ఎప్పటికీ వాడాలంటే ఎంతో ఆర్థిక ఇబ్బందులతో కూడిన విషయమని బాధ్యత కుటుంబ సభ్యులు వాపోతున్నారు ఓ పక్క కుటుంబ పోషణతో పాటు వైద్యం కోసం చేసిన అప్పులు కూడా చెల్లించే చెల్లించాల్సి ఉందని మరోపక్క ముగ్గురు ఆడపిల్లల పోషణతో పాటు వారి పోషణ బాధ్యత కూడా తనపై ఉండడంతో దిక్కుతోచని స్థితిలో కుమారి భర్త రమేష్ ఉన్నాడు కాగా రమేష్ కు మొత్తం ఆడపిల్లలు ఉండగా ఇద్దరు పిల్లలు పదో తరగతి చదువుతుండగా మరో అమ్మాయి డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది మండలంలో విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుడు న్యాయవాది, రచయిత చిడే%శీ% రవికుమార్ తన యొక్క మిత్ర బృందంతో ములుగు జిల్లా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమారి వారితో సంప్రదించడంతో వెంటనే దయ హృదయంతో స్పందించి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం క్యాన్సర్ పేషెంట్ యొక్క బంధువులకు అందజేశారు స్వచ్ఛంద సంస్థలు దయగల దాతలు స్పందించి పండ కుమారి వైద్య మందుల కోసం సహాయం అందించగలరని బాధిత కుటుంబ%శీ% వేడుకుంటుంది. ఈ కార్యక్రమంలో కోర్స జ్యోతి సున్నం నరేష్ బొగ్గుల పుష్ప, కొప్పుల వినోద్ చిడెం అయ్యప్ప, పాల్గొన్నారు.

# బండి సంజయ్ అమెరికా పర్యటన..

## -10 రోజుల పాటు అక్కడే..



**టీ మీడియా, ఆగస్టు 31,హైదరాబాద్:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. పది రోజుల పాటు ఆయన యూఎస్‌లోనే ఉండనున్నారు. శుక్రవారం (సెప్టెంబర్ 1) తెల్లవారుజామున బండి సంజయ్ యూఎస్‌కు పయనం కానున్నారు. శనివారం (సెప్టెంబర్ 2) అట్లాంటాలో జరిగే ఆప్తా (అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్) 15వ వార్షికోత్సవంలో బీజేపీ ఎంపీ ప్రసంగించనున్నారు. వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, న్యూజెర్సీ, డల్లాస్ సహా పలు రాష్ట్రాల్లో బీజేపీ ఎంపీ బండి సంజయ్ పర్యటన ఖరారైంది. అక్కడి తెలుగు ఎన్నారై సంఘాలతో ఆయన భేటీ అవుతారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ, సినీ, కళా, సాహిత్య, నాటక, సేవా, వైద్య, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు ఈ సమావేశాల్లో పాల్గొననున్నారు.

# కొనసాగుతున్న దస్తావేజు లేఖర్ల నిరసన



**టీ మీడియా, ఆగస్టు 31,ఏలూరు :** ప్రైమ్ 2.0ను రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజులుగా దస్తావేజు లేఖరులు కార్యక్రమాన్ని చేస్తున్నారు. ప్రైమ్ 2.0 వల్ల దస్తావేజులు లేఖర్ల కుటుంబాలు వీధిన పడతాయని దస్తావేజుల లేఖర్ల రాష్ట్ర అధ్యక్షులు పెనుమాక వెంకట సుబ్బారావు తెలిపారు. కక్షిదారులకు దస్తావేజు లేఖరులు లేకపోవడం వల్ల నేరుగా వారికి స్లాట్లు బుక్ చేయడం వల్ల ఆస్తికి సంబంధించి ఎటువంటి ఖచ్చితమైన రిజిస్ట్రేషన్ లేకపోతే బ్యాంకుల ద్వారా లోన్లు కూడా రావని తెలిపారు.దీనివల్ల కక్షిదారులు కూడా ఇబ్బందులు పడతారని అన్నారు. దీనివల్ల లాభనష్టాలపై పరిశీలన చేసి దానిపై తగు చర్యల నిమిత్తం ముందుకు సాగుతామన్నారు. ప్రస్తుతానికి రెండు రోజులు పెన్డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనిపై ప్రభుత్వం నుండి వచ్చే స్పందనపై తదుపరి కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు గారపాటి వీరాస్వామి, వైట్ అండ్ వైట్ నాయుడు, లింగి శెట్టి సతీష్ బాబు, యూ పాపారావు, రాము, జియావుద్దీన్, వంకాయలు బుజ్జి, నరేష్, హనుమంతరావు, డి ఎన్ వి ప్రసాద్, సిహెచ్ వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా, రాఖీ కడుతా లేవు

## పండుగపూట చెల్లెలికి పుట్టెడు దు:ఖం



**టీ మీడియా, ఆగస్టు 31,నర్సాపూర్:** రాఖీ పండుగ వేళ ఒక్కగానొక్క అన్నకు రాఖీ కట్టాలని బయలుదేరి వచ్చారు ఆ అక్క చెల్లెలు.. ఇంటికి చేరుకోగానే పిడుగు లాంటి మరణ వార్త వినవలసి వచ్చింది. రాఖీ కట్టడానికి అన్న లేదని తెలిసి గుండెలసెల ఏడ్చారు. అన్నా లేవు రాఖీ కడతాము. అంటూ ఆ చెల్లెలు ఇద్దరు చేసిన రోదనలు అక్కడి వారందరని కలిచివేసాయి. ఈ సంఘటన మెదక్ జిల్లా ఆవంచ గ్రామంలో గురువారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆవంచ గ్రామానికి చెందిన కొండి జగన్ 45 సంవత్సరాలు అనే వ్యక్తి అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా బాధపడుతూ ఉన్నాడు. .అయితే గురువారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల ప్రాంతంలో అస్వస్థత గురై మృతి చెందాడు .కాగా రాఖీ పండుగను పురస్కరించుకొని జగన్ కు తన ఇద్దరి చెల్లెలు నరసమ్మ ,అంబికలు ఉన్నారు అన్నకు రాఖీ కట్టేందుకు వచ్చిన సంతోషంతో వచ్చిన చెల్లెళ్లకు విషాదం ఎదురయింది సంతోషంగా రాఖీ కడదామని వస్తే మాకు లేకుండా పోయావా అన్న అంటూ మృతదేహం వద్ద రోదిస్తుండడంతో గ్రామంలోని పలువురు కంటతడి పెట్టారు దీంతో ఆవంచ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# పార్టీ బలోపేతనికి పని చెయ్యటమే పాలేరు ఆడబిడ్డగా నాకు రక్షబంధన్ కానుక

**టీ మీడియా, ఆగస్టు 31, కూసుమంచి:** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరు లోని రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి గారి క్యాంపు కార్యాలయం లో రాక్షబంధన్ వేడుకలు ఘనం గా జరుపుకున్నారు, ఈ రోజు ఉదయం నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల నాయకులు పాలేరు లోని శ్రీమతి మాధవీ రెడ్డి గారి క్యాంపు కర్యాలయానికి చేరుకొని శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి గారి తో ర్యాకీలు కట్టించుకొని శుభాకాంక్షలు తెలిపారు, పాలేరు ఆడబిడ్డగా పార్టీ బలోపేతనికి అహర్నిశలు పాటు పడుతున్న శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి గారికి అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు అనంతరం ముఖ్యనాయకులు కార్యకర్తల తో కలిసి శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి రాక్షబందన్ కేక్ ను కట్ చేశారు, ఈ సందర్భం గా శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి గారు రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్న నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను చేవెళ్ల %ం౩ ర్% డిక్లరేషన్ ను గడప గడప కు తీసుకువెళ్లి పార్టీ ని గెలిపించటమే పాలేరు నియోజకవర్గ ఆడబిడ్డగా నాకు మీరు ఇచ్చే రక్షాబంధన్ కానుకా అన్నారు, అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హఫీజుద్దీన్ నివాసానికి వెళ్లి ర్యాకీ కట్టి వారి ఆశీర్వాదం తీసుకున్నారు అనంతరం నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నాయకులకు ర్యాకీలు కట్టి వారి ఆశీర్వాదం పొందారు,పాలేరు లో జరిగిన రక్షా బంధన్ వేడుకల్లో పాలేరు ఎంపీటీసీ శీలం నాగమణి లచ్చయ్య, నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ దేగల మలుసూరు, గోరీల పాడు మాజీ సర్పంచ్ గుగులోత్ బాబు నాయక్, చౌటపల్లి మాజీ సర్పంచ్ గాజుల పిచ్చయ్య, రామకృష్ణ, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాసరావు, కొవ్వూరి వెంకట్ రెడ్డి, అద్దంకి కోటయ్య చారి,రాసాల గురవయ్య, ఎల్లావుల లింగయ్య, అద్దంకి చంద్రయ్య చారి, అద్దంకి శ్రీధర్ చారీ, చౌటపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణ, ఉపేందర్,



మహమూద్, యువజన కాంగ్రెస్ నాయకుడు తైదల వీరస్వామీ,భూక్యా సుమన్, శివ,దాసరి రామయ్య వల్లెపు రామయ్య, నాయకన్ గూడెం లో జరిగిన కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముదిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు గడ్డం గంగయ్య, బాల్నే శ్రీశైలం, నిమ్మర బోయిన సంతోష్,సింగం శంకర్ , సింగం రమేష్ సాయి శివ బిక్సమ్ తిరమలాయపాలెం మండలం లో జరిగిన రక్షా బంధన్ వేడుకల్లో **SC** జిల్లా ఉపాధ్యక్షుడు నీరుడు లాజరస్, సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు శామకూరి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల ఛైర్మెన్ బాజా సత్యనారాయణ, రావురి యాకయ్య, మండల కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ వీరన్న, మండల కాంగ్రెస్ నాయకుడు గుండా రఘురామ్ రెడ్డి,నిజాం, ఖాదర్, భద్రయ్య, అబ్దుల్ కలాం, మట్టపల్లి చంద్రారెడ్డి,ఇతర మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు, కూసుమంచి లో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో జిల్లా %ం౩% సెల్ నాయకుడు కనకం మైసయ్య, లోక్యా తండ సీనియర్ నాయకులు రాజు, ధర్మ తండ నాయకులు వాడిత్యా చందు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు శంసుద్దీన్ ఇతర మండల నాయకులు పాల్గొన్నారు,

## రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి




**టీ మీడియా, ఆగస్టు 31పులివెందుల :** పట్టణంలోని శ్రీకృష్ణ దేవాలయం సమీపంలో శుక్రవారం ద్విచక్ర వాహనాన్ని స్కార్పియో డీకొట్టడంతో ద్విచక్ర వాహనంలో వస్తున్న ఊడగండ్ల వలి(43), ఆయన భార్య రమీజా (35)లు మృతి చెందారు. వివరాల మేరకు పులివెందుల మండలం కానేపల్లి గ్రామానికి చెందిన వలి తన కొడుకు బాల కులాయప్పకు కడుపునొప్పి రావడంతో చికిత్స కోసం తన భార్య రమీజా ను తీసుకొని ద్విచక్ర వాహనంపై బయలుదేరారు పులివెందుల శ్రీకృష్ణుని గుడి ఆలయ సమీపంలో శిల్పారామం రోడ్ లో వస్తున్న స్కార్పియో ద్విచక్ర వాహనం నుండి కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న వలి అక్కడికక్కడే మృతి చెందాడు అతని భార్య రమీజాకు , కొడుకు బాల కులాయప్పకు తీవ్ర గాయాలు , వెంటనే వారిని అంబులెన్స్ వాహనంలో ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ రమీజా మఅతి చెందింది, ప్రస్తుతానికి కులాయప్పకు ప్రథమ చికిత్స చేశారు ప్రాణాయామం ఏమీలేదని అన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడంతో,వీరికి ఉన్న ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. ఈ విషయం తెలుసుకున్న వారి బంధువులు ఏరియా ఆసుపత్రికి చేరుకొని బోరు విలపించారు. అనంతరం ఈ మృతదేహాలను పోస్టుమార్టం గదికి తరలించారు.

# 2.0 కార్డ్ ప్రైమ్ వెర్షన్ ద్వారా రిజిస్ట్రేషన్లు




- నేటి నుంచి అమలుకు
- బుక్ చేసుకున్న 20 నిమిషాల్లో రిజిస్ట్రేషన్
- ఆందోళనలో డాక్యుమెంట్ రైటర్లు
- 3న విజయవాడలో రాష్ట్ర సమావేశం

**టీ మీడియా, ఆగస్టు 31అమరావతి బ్యూరో :** రాష్ట్ర వ్యాప్తంగా స్టాంప్స్, అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ప్రస్తుతం వాడకంలో ఉన్న కార్డ్ 1.0 వెర్షన్ స్థానంలో ఇకపై 2.0 వెర్షన్ అమలులోకి రానుంది. కొత్త వెర్షన్‌ను ప్రభుత్వం సెప్టెంబరు 1 నుంచి అందుబాటులోకి తెస్తున్నప్పటికీ, రిజిస్ట్రేషన్ ప్రక్రియ దశలవారీ సెప్టెంబరు 15 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా నూటికి నూరు శాతం అమలయ్యేలా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ఆ శాఖ కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్ (కార్డ్-ప్రైమ్ 2.0) అనే సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. ఈ విధానం అమలు ద్వారా భౌతికంగా డాక్యుమెంట్లు లేకుండా ఇ-డాక్యుమెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సులభతరంగా చేసుకునే అవకాశం కలగనుంది. ఈ వెర్షన్ అమలు ద్వారా తమకు పని లేకుండా పోతుందని, తమ కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఇదే వృత్తిలో కొనసాగుతున్నాయని డాక్యుమెంట్ రైటర్లు పేర్కొంటున్నారు. అంతేకాకుండా స్టాంప్ వెండర్ల పొట్ట కొట్టేలా ఈ నిర్ణయం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ వ్యవహారాలు డిజిటల్ సంతకాలతో సాగనుందని, డిజిటల్ సంతకం ఎక్కడైనా పొరబాటున చోరీకి గురైతే వారికి ... రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని తాము తయారు చేసుకున్న దస్తావేజు సాఫ్ట్‌కాపీ అప్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవచ్చని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ పేర్కొంది. నూతన విధానం ద్వారా దస్తావేజుల్లో వివరాలను ఎవరికి వారే నమోదు చేసుకోవడం వల్ల తప్పులు లేకుండా ఉంటాయని, ఆధార్‌తో లింక్ చేయడం వల్ల తప్పుడు వ్యక్తులు రిజిస్ట్రేషన్లకు పాల్పడే ప్రమాదం లేకుండా చేయొచ్చని పేర్కొంటోంది. డాక్యుమెంట్లు స్కానింగ్ ప్రక్రియ ఉండదు కాబట్టి రిజిస్ట్రేషన్ ప్రక్రియ 20 నిమిషాల్లో పూర్తవుతుందని ఆశాఖ తెలిపింది. నూతన విధానం ద్వారా తాము చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు వివరాలను తామే క్యాలిక్యులేట్ చేసుకోవచ్చని, అలాగే రిజిస్ట్రేషన్ ఛార్జీలు సులభతరంగా ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించవచ్చని ప్రభుత్వం పేర్కొంటోంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం తమకు కన్వీనియంట్ టైమ్‌లో స్లాట్ బుక్‌చేసుకుని 20 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని, ఈ విధానంలో వినియోగదారులు ఎలాంటి ఫిజికల్ డాక్యుమెంట్లు సబ్ రిజిస్ట్రార్ వద్దకు తీసుకువెళ్లనవసరం లేదని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ పేర్కొంది.

## అపోహలకు తావు లేకుండా టీచర్ల బదిలీలు

### - మంత్రి సబితఇంద్రారెడ్డి



**టీ మీడియా, ఆగస్టు 31,హైదరాబాద్ :** ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను న్యాయస్థానం తీర్పుకు లోబడి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీలకు హైకోర్టు అనుమతించిన నేపథ్యంలో గురువారం ఎస్‌సీఈఆర్‌టీ కార్యాలయంలో విద్యా శాఖ అధికారులతో మంత్రి సబిత సమావేశమయ్యారు.పూర్తి పారదర్శకతతో ఎలాంటి అపోహలకు తావులేకుండా పదోన్నతులు, బదిలీల ప్రక్రియను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన విధి, విధానాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులకు దరఖాస్తు చేసుకోవలసిందిగా విద్యాశాఖ తరపున వ్యక్తిగతంగా మెసేజ్‌లు పంపాలని ఆదేశించారు. ఆన్‌లైన్ ప్రక్రియలో సాంకేతికపరమైన సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని టీఎస్ ఆన్‌లైన్ అధికారులను సూచించారు. ఈ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు.జిల్లాల్లో పదోన్నతులు, బదిలీల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు వీలుగా రాష్ట్రస్థాయి అధికారులను ఆయా జిల్లాల్లో పర్యవేక్షకులుగా నియమించాలని ఆదేశించారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు సాఫీగా జరిగేలా చూడాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. సమావేశంలో పాఠశాల విద్యా సంచాలకులు దేవసేన తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వినూత్న నిరసన



**టీ మీడియా, ఆగస్టు 31,చిత్తూరు :** బంగారుపాళ్యంలో మండల సర్వసర సమావేశంలో 170వవార్డు సర్పంచ్ ప్రకాష్ నాయుడు వినూత్న ప్రదర్శనతో బిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అందించిన 14. 15 ఆర్థిక నిధులను పక్కదోవ పట్టించి పంచాయతీల అభివృద్ధికి నోచుకోకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వెంటనే పంచాయతీ ఖాతాల్లోకి జమ చేయాలని నిరసన తెలియజేశారు. అనంతరం పోలీసులు అదుపులో తీసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు.

# రెండు నెలల్లో లోక్‌సభ రద్దు


### - కాంగ్రెస్ నేత చింతా మోహన్



**టీ మీడియా, ఆగస్టు 31, హైదరాబాద్ :** రెండు నెలల్లో లోక్‌సభ రద్దు కావడం ఖాయమని మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత చింతా మోహన్ చెప్పారు. లోక్‌సభకు నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎన్నికలు జరుగుతాయని జోస్యం చెప్పారు. ఇండియా కూటమి బలపడుతుందన్న భయంతో వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌ను కేంద్రం తెరపైకి తెచ్చిందని అన్నారు.

గురువారం ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీని గద్దె దింపేందుకు ఇం.డి.యా కూటమిలో భావ సారూప్యత కలిగిన పార్టీలు కలుస్తున్నాయని చెప్పారు. మోదీ సర్కార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వంటగ్యాస్‌పై రూ.200 తగ్గించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500కే సిలిండర్ సరఫరా చేస్తామని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన ధరలు ఉన్నాయని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం నవరత్నాల పేరతో రూ.2.50 లక్షల కోట్లు స్వాహా చేసిందని ఆరోపించారు.

## క్రోమ్ అప్‌డేట్ చేసుకోండి



**టీ మీడియా, ఆగస్టు 31, న్యూఢిల్లీ :** గూగుల్ క్రోమ్ యూజర్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. గూగుల్ క్రోమ్ యూజర్ల డాటా తస్కరణకు గురయ్యే అవకాశం ఉందంటూ తెలిపింది. క్రోమ్‌లో హ్యాక్‌కు గురయ్యే కొన్ని అంశాలను గుర్తించినట్లు పేర్కొంది.
వెంటనే క్రోమ్‌ను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సీఈఆర్‌టీ-ఇన్) వెల్లడించింది. అప్‌డేట్ చేసుకోకపోతే యూజర్ల వ్యక్తిగత డేటా, బ్యాంకు సంబంధిత సమాచారం హ్యాకర్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని తెలిపింది.

## ఆపరేషన్ గజ సక్సెస్



**టీ మీడియా, ఆగస్టు 31,చిత్తూరు :** ఏపీలోని చిత్తూరు జిల్లాలో బీభత్సం సృష్టిస్తున్న అధికారులు ఎట్టకేలకు బంధించారు. ముగ్గురు మఅతికి కారణమైన ఏనుగును పట్టుకోవడానికి అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, రెండురోజులుగా చేసిన ప్రయత్నాలు గురువారం ఫలించాయి. చిత్తూరు జిల్లా రామాపురం వద్ద ఏనుగు సంచరిస్తుందని సమాచారం అందుకున్న అటవీ అధికారులు గాలింపు చర్యలు మొదలు పెట్టారు.చెరుకుతోటలో ఉన్న ఏనుగును గమనించి దానికి మత్తు ఇంజిక్షన్ ఇచ్చి బంధించారు. ఇదే ఏనుగు చిత్తూరు జిల్లాలోని గుడిపాల మండలం రామాపురంలో వెంకటేశ్, సెల్వి దంపతులపై దాడి చేపి చంపివేసింది. దీంతో వారు అక్కడికక్కడే మఅతి చెందారు. మరో చోట కూడా ఏనుగు మరో వ్యక్తిపై దాడి చంపింది. సి.కె పల్లి గ్రామంలో కార్తీక్ అనే వ్యక్తిపై దాడి చేసి గాయపరిచింది. గాయపడ్డ అతడినిస్థానికులు ఆసుపత్రికి తరలించారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట : టీటీడీ ఈవో



**టీ మీడియా, ఆగస్టు 31, తిరుమల :** అధికమాసం కారణంగా ఈ ఏడాది సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో జరిగే రెండు బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు టీటీడ ఈవో ఎవి.ధర్మారెడ్డి వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం జిల్లా కలెక్టర్, ఎస్పీ, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్, టీటీడీలోని అన్నివిభాగాల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఇందు కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని వివరించారు. సెప్టెంబర్ 18 నుంచి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. సెప్టెంబరు 18న ఏపీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు.

బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామని, వారికి సంతృప్తికరంగా వాహనసేవల దర్శనంతోపాటు మూలమూర్తి దర్శనం కల్పిస్తామని చెప్పారు. బ్రేక్ దర్శనాలకు సిఫారసు లేఖలు స్వీకరించబడవని స్పష్టం చేశారు. స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులకు మాత్రమే అనుమతిస్తామని వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు తదితర ప్రివిలేజ్డ్ దర్శనాలను రద్దు చేసినట్టు వెల్లడించారు. భక్తుల భద్రత దృష్ట్యా సెప్టెంబరు 22న గరుడసేవ రోజున ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేశామన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో తొమ్మిది రాష్ట్రాల నుంచి కళాకారులను ఆహ్వానించి వాహనసేవల ఎదుట కళాప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని వివరించారు.

## భారత్‌లో జెట్ ఇంజిన్ల తయారీకి ఆమోదం



**టీ మీడియా, ఆగస్టు 31, న్యూఢిల్లీ :** భారత వైమానిక దళానికి అవసరమైన ఫైటర్ జెట్ ఇంజిన్లను తయారు చేసేందుకు భారత్‌కు చెందిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కు జీఈ ఏరోస్పేస్‌తో ఒప్పందానికి అమెరికా కాంగ్రెస్ (పార్లమెంట్) అంగీకరించింది. ఈ విషయమై జూన్‌లో ఇరు దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. అమెరికా కాంగ్రెస్ ఆమోదంతో భారత్‌తో కలిసి జీఈ ఏరోస్పేస్ పని చేయడానికి మార్గం సుగమమైంది. జెట్ ఇంజిన్ల టెక్నాలజీని ఇరు దేశాలు బదిలీ, భారత్‌లో హెచ్‌ఏఎల్ ఆధ్వర్యంలో ఎఫ్414 ఫైటర్ జెట్ ఇంజిన్ల తయారీ జరుగుతుంది. ఈ ఒప్పందంతో ఈ రంగంలో అనూహ్య మార్పు సంభవిస్తుందని, భవిష్యత్‌లో జెట్‌లను మనమే తయారు చేసుకునే సామర్థ్యం లభిస్తుందని హెచ్‌ఏఎల్ చీఫ్ సీబీ అనంతకృష్ణన్ తెలిపారు.

Printed and Pubished by : S.Murali Krishna Chairman, TMEDIA-APGVB Road, Mamillagudem, Khammam, Phone no:8919710365